D/29.4.55

నాలుగు పేజీలు అ. జి. 0—1—0

గోలకొండ పత్రిక

(౧౦౦౬౭)

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైద్రాబాద్ 28-4-55 శుక్రవారం

గోలకొండపత్రిక
సంవత్సరం చందా అ.జి. రు. 25—0—0
ఆరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
యూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925 రిజిష్టర్డు H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 96

5 వేల సత్యాగ్రహుల ఆవశ్యకత

పూనా, ఏప్రిల్ 28

భారతీయులంతా ముందుకువచ్చి గోవా విముక్తికి పూనుకోవాలని మహారాష్ట్ర కిసాన్ సోషలిస్టు పార్టీ అధ్యక్షులు ఎన్. జి. గోరే నేడు పిలుపునిచ్చారు.

ఇక్కడ ఒక ప్రకటనను చేస్తూ శ్రీగోరే ఐదువేల సత్యాగ్రహులు సిద్ధంగా వస్తే గోవాను రెండు నెలల లోగా విముక్తం చేయడం సాధ్యం కాగలదని అన్నారు. గోరే వచ్చేనెల గోవాకు వెళ్ళి సత్యాగ్రహాన్ని జరుపనున్నారు. వీరు మే 12వ తేదీన సత్యాగ్రహాన్ని చేయగలరు. ఇది 1857లో దేశవిప్లవం ప్రారంభమైన తేదీ. [యు. పి. ఐ]

ఫార్మోజా పరిష్కారానికై బాండుంగ్ చర్చలు

సహాయకారికాగలవని ఢిల్లీలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఫార్మోజాసమస్యపై చైనా ప్రధాని కావించిన సూచన తనకు ఏమాత్రమూ క్రొత్తగా కనిపించలేదనీ, ఆశ్చర్యం కలిగించలేదనీ, చైనా అభిప్రాయం మేమిటో తనకు ముందే తెలుసుననీ, కాని విశదంగా చౌ ఎన్ లై తమకు యీమధ్య చెప్పబోవుచున్నాడో మాత్రం తనకు ముందుగా తెలియదనీ నేడు భారత (ప్రధానమంత్రి నెహ్రూ) అన్నారు. ఫార్మోజాసమస్యారిష్కారానికి బాండుంగు సమావేశంకొంతసహాయకారి కావచ్చునని చేయగలదన్న ఆశాభావం ఆయన మాటలలో వ్యక్తమైంది.

నెహ్రూ ఈ మధ్యాహ్నం కలకత్తా నుండి ఇక్కడికి వచ్చారు.

మరి చర్చలలో క్యుమింగ్‌టాంగ్ ప్రతినిధి పాల్గొనాలంటారా లేదా అని ఒకరు ప్రశ్నించగా ఎవరుపాల్గొనాలో, ఎవరు కూడరో నాకవసరము లేదు, నాకు కావలసింది సమస్యా పరిష్కారానికి కృషిజరగడమేనని నెహ్రూ అన్నారు. బాండుంగు సమావేశం శాంతి సాధనోద్దేశంతో జరిగితే కాబట్టి ప్రభావం ఉండకపోవచ్చునాయన మరో ప్రశ్నకు జవాబిచ్చారు. చివరకు పిన్పుదంలోఉన్న సమస్య రక్షణాధికారం ఐక్యరాజ్యసమితి ఛార్టరుకు అనుబంధించిన విషయమేనని, అయినా ఇందులో అగ్రరాజ్యాలుచేరి పరిస్థితిని వినియోగించుకోవచ్చునని, ఇది ప్రధాన శంకయనీ కూడా నెహ్రూ స్పష్టపరిచారు. "29 రాజ్యాలకు ఘనసహకారం ఎలా సాగిందంటే ప్రతి రాజ్యపు దృక్పథమను ఆవయత్నంలో ప్రతిఫలించింది" అని నెహ్రూ అన్నారు.

బాండుంగ్ సమావేశానికి సూత్రధారులు మీరేనని ఒప్పుకుంటారా అని ఒకవిలేఖరి ప్రశ్నించగా నెహ్రూ "కానివిషయం నేనెట్లా ఒప్పుకొనేది? ఈ సమావేశపు పెనుకవున్న శక్తి నేను కాదు. 29 రాజ్యాల ప్రతినిధులూ దీని వెనుకఉన్నారు" అని జవాబిచ్చారు.

ఆయన విలేఖరులతో ఉత్సాహంగా మాట్లాడుతూ బాండుంగ్ చాలా ఆకర్షవంతమయిన ప్రదేశమని అభిప్రాయమిచ్చారు. అందువల్ల కూడా అంటే వాతావరణము; శీతోష్ణస్థితి, పరిసరాలవల్ల కూడా కొంత బాండుంగు సమావేశం విజయవంతమయినదనీ నెహ్రూఅన్నారు. తాను పార్లమెంటులో బాండుంగ్ సమావేశంపై ప్రకటన చేస్తాననీ కాని ఎప్పుడుచేసేదీ తెలుపజాలననీ విలేఖరులతో నెహ్రూ అన్నారు.

ఈ మధ్యాహ్నం యిక్కడ మరి ఈజిప్టుప్రధాని నాసర్, అఫ్‌గాన్ ఉపప్రధాని నయాంలతో వచ్చిన భారత ప్రధాని నెహ్రూకు ఘనస్వాగతమీయబడింది. అధికారులు, మంత్రులు, రాయబార కార్యాలయ ప్రముఖులు హాజరయ్యారు. కలకత్తానుండి ప్రత్యేక విమానంలో వచ్చిన సూడాన్ ప్రధాని కలసుకొనినిమిత్తం కొంతసేపు విమానాశ్రయంలో నిలిచివున్నారు.

బాండుంగ్ సమావేశంపై సూడాన్ ప్రధాని అభిప్రాయం

నెహ్రూ, నాసర్, నయాంలు వచ్చిన విమానంన్యూఢిల్లీ రిన తర్వాత కొద్ది సేపటికి సూడాన్ ప్రధాని సయ్యద్ ఇస్మాయిల్ ఎల్ అజారీ ప్రయాణం చేస్తున్న విమానం ఢిల్లీ చేరింది. నెహ్రూ తదితర అధికారులు ఆయన నాహ్వానించారు. సైకళ్ళు విమాన శాఖలవారు గౌరవ వందనం సమర్పించారు. తరువాత నెహ్రూ మంత్రులను ఉన్నతాధికారులను అజారీకి పరిచయం చేశారు.

విలేఖరులతో మాట్లాడుతూ అజారీ తాను ఇండియా రావడం ఇద్దరి ప్రధానులనీ యీ సంబంధాలు ముత్సుందు ఉభయదేశాల నన్నిహిత స్నేహానికి దారి రాగలవనీ అన్నారు. బాండుంగ్ సమావేశం అత్యుత్కంగా విజయవంతమైనదని ఆయన అన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం 29 రాజ్యాలు సహకార పూర్వకమైన దృక్పథాన్ని వెల్లడించడమేనని ఆయన అన్నారు. బాండుంగ్ సమావేశ విజయానికి నెహ్రూ ఎంతో పాటుపడ్డారని అజారీ అన్నారు.

ఈజిప్టు, సూడాన్ దేశాల సంబంధాలమధ్య మాట్లాడుతూ అజారీ ఉభయ దేశాలూ సోదరభావాన్ని ప్రదర్శిస్తున్నాయనీ రెండూ కూడా దేశ సౌభాగ్యానికి మూలకందమైన నైలునదిమీదే లాభాన్ని పొందుతున్నాయనీ ఈజిప్టులో సూడాన్ లీనమయ్యేదీలేనిది సూడాన్ ప్రజలకు గల స్వయం నిర్ణయాధికారంతో సూడాన్ ప్రజలే నిర్ణయిస్తారనీ అజారీ పేర్కొన్నాడు.

సూడాన్ ప్రధాని ఢిల్లీలో మూడు రోజులుంటారు. ఆయన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను మౌలానా ఆజాద్‌ను కలుస్తారు. సోనిపేట కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాన్ని, ఢిల్లీలోని చారిత్రక స్థలాలను, నేషనల్ ఫిజికల్ లేబరేటరీ, వ్యవసాయ పరిశోధనా సంస్థను సందర్శిస్తారు. అజారీతో పాటు మరికొద్దిరు సూడాన్ మంత్రులుకూడా ఉన్నారు. (యు-పి-ఐ)

బాండుంగ్‌లో అల్జీరియాపై చర్చ

ఫ్రెంచి ప్రధాని విమర్శ

పారిస్, ఏప్రిల్ 28

బాండుంగ్ సమావేశంలో 29 ఆసియా ఆఫ్రికా రాజ్యాలూకలిసి అల్జీరియా సమస్య ఫ్రాన్స్ ఆంతరంగిక సమస్యకానట్లుగా భావించబడి చర్చింపబడకుండా పైన్చి ప్రధాని ఎడ్గార్ ఫారే కరరాత్రి తన ఆశ్చర్యాన్ని వెల్లడిస్తూ బాండుంగ్‌లో అల్జీరియా చర్చ జరుగవలసినది కాదన్నాడు.

అల్జీరియా ఫ్రాన్స్‌లో భాగమనీ, ఫ్రెంచిపౌరులకున్న సౌకర్యాలన్నీ హక్కులన్నీ అల్జీరియా ప్రజలకున్నాయనీ ఫ్రెంచి భవిష్యత్తుతో అల్జీరియా భవిష్యత్తుముడిపడి ఉందనీ ఎడ్గార్ ఫారే అన్నాడు.

బాండుంగ్ సమావేశం అల్జీరియా మొరాక్కో, ట్యూనీషియాలకు స్వాతంత్ర్యం ప్రసాదింపబడాలనీ ఫ్రాన్స్‌ను కోరుతూ తీర్మానింపబడిన విషయం పాఠకులెరిగినదే.

ఎడ్గార్ ఫారే కరరాత్రి తూర్పు ఫ్రాన్స్‌లో ఒక చోట మాట్లాడుతూ బాండుంగ్ సమావేశపు తీరు ఎత్తుకథోయినా ప్రపంచపు మరో భాగంలో జరిగిన సమావేశాన్ని పట్టి ఫ్రాన్స్‌పై కోపపడినపాత పేమీకాదన్నారు. (యు.పి.ఐ)

శ్రీమతి జోషిసోరి సత్యాగ్రహం

సావంత్‌వాడి, ఏప్రిల్ 28

గోవాజాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సుభాషిణీదేవి జోషిసోరి శ్రీమతి అరాబాయి ఫాడ్కే నిన్న ఆర్గురు స్వచ్ఛంద సేవకులతో పాటు షిర్గాం గ్రామంలో సత్యాగ్రహం చేసింది.

దోపిడి రహితమైన ఆఫ్రికా ఆసియాల నిర్మాణం

చిలుకతో మైత్రి!

సికింద్రాబాద్, ఏప్రిల్ 28

ఒక స్థానిక డాక్టరు తమ పెంచే చిలుక చిరకాలంగా వ్యాధితో బాధపడటం సహించలేక దానిని తన చేతులతోనే చంపివేసి దానిని ఊరేగించి దహన సంస్కారాలుచేశాడు.

ఆడాక్టరు చిలుక చనిపోవడానికి చాల విచారించి తన తొడపై కూర్చుండబెట్టుకొని దానిని వాహనంలో ఊరేగించాడు.

15 సంవత్సరాలుగా ఆవిడతో స్నేహం నెరపిన ఈ డాక్టరుఇష్టము ఒంటరితనంతో పడిన కష్టము భావించి మూడురోజులుగా తన ఆసుపత్రికి వెళ్ళడంగాని, భోజనం చేయడంగాని విరమించాడు.

కాందిశీకులవలస

తగ్గినట్లుగా రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

తూర్పుబెంగాల్‌నుండి ఇండియాకు కాందిశీకుల రాక కొంత తగ్గినదని ఈ నేత రాజ్యసభాధ్యక్షుడిప్యూటీపున రావాన శాఖామంత్రి శ్రీ జి. కె. భోన్‌స్లే ప్రకటించారు. తాను తదనంతరం పునరావాస మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నాతో టెలిఫోన్‌పై మాట్లాడి యీసమాచారం తెలుపుచున్నట్లు ఆయన అన్నారు.

శ్రీ అనిల్. కె. చాందా పాకిస్థాన్ మైనారిటీలమంత్రి పియారుద్దీన్ ఖాన్‌తో పాటు తూర్పుబెంగాల్ లోపర్యటించి న్యూఢిల్లీపస్తారని ఆయన తెలిపారుకూడా. శ్రీచాందాతన పర్యటనానంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారు. ఇది పార్లమెంటు ముందుంచబడేదీ లేనిదీ మాత్రం ఆయన తెలుపలేదు.

స్వల్పవ్యవధి తక్కావీలు

హైద్రాబాద్, ఏప్రిల్ 28

స్వల్పవ్యవధి తక్కావి అప్పు పై ఖరీదులో 50 శాతం డబ్బుముందుగా కట్టనవసరం లేకుండా పెట్రోలైజర్లు, అభివృద్ధికర వితరణాలు మున్నగునవి నమ్మకం చేయడానికి హైద్రాబాద్ ప్రభుత్వం నిశ్చయించినట్లు ఒక ప్రకటన తెల్పింది.

1954 లో 5.533 కోతుల ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

1954 లో భారతదేశంనుండి వివిధ దేశాలకు మొత్తం 59533 కోతులు ఎగుమతిచేయబడినట్లు లోకసభలో వాణిజ్య శాఖా డిప్యూటీమంత్రి శ్రీ నిత్యానంద కానంగో తెలిపారు.

మరోప్రశ్న కాయన సమాధానమిస్తూ ఇండియా టీబోర్డువారు 639 తేయాకు నమూనాలను పరిశీలించి అందులో 300 నమూనాలు కల్తీనమూనాలని తేల్చారనికూడా తెలిపారు.

పంజాబుకు ఆదనంగా జాతీయ విస్తరణ బ్లాకులు

ఛండీఘర్, ఏప్రిల్ 28

మరొకటి జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకులనుకూడ పంజాబుకు మంజూరు చేయబడినవి.

దీనితో పంజాబుకు యింతవరకు మంజూరు అయిన జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకులసంఖ్య 20 కాగలదు.

ఇండియా - ఈజిప్టుల స్నేహం తోడ్పడవలెనని ఆకాంక్ష

ఈజిప్టుప్రధానిచే ఇండో ఈజిప్టు మిత్రత్వ సంఘ ప్రారంభోత్సవం

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్ 28

రాజకీయ ప్రాబల్యం, దోపిడి తత్వమునకు దూరమైన ఆఫ్రికాఆసియాల నిర్మాణానికి భారత ఈజిప్టుదేశాల స్నేహసహకారాలు దోహదమివ్వవలెనని ఇండో ఈజిప్టు మిత్రత్వ సంస్థ ప్రారంభోత్సవ సందర్భంలో ఆకాంక్షింపబడినది.

నేడు క్రొత్త ఈజిప్టు ప్రధాని కల్నల్ నాసరు ప్రారంభోత్సవం చేశారు.

భారత ఈజిప్టు దేశాల ప్రధానులు పండిత్ నెహ్రూ, కల్నల్ నాసర్‌ల సమక్షాలలో ఇక్కడ ఇండియా ఈజిప్టు మిత్రత్వసంఘం నేటిసాయంత్రం ప్రారంభించబడినది.

ఈ సంఘమునకు విజయము దేహరవలెనని భారత ప్రధాని కోరుతూ యారెండు దేశాలు మాత్రమేకాక ఇతర దేశాలతో స్నేహ సంబంధాల స్థిరపరచుకొనవలెనని స్నేహితుల సంఖ్య ఎంత అధికముయితే అంత మంచిదని అన్నారు.

ఇట్టి స్నేహ సహకారాలు లేనిచో వివిధ సమస్యలు పరిష్కారం కాజాలవని అన్నారు.

కల్నల్ నాసర్ ఈజిప్టు ప్రధాని రెండు దేశాల స్నేహ చరిత్రను వివరిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో ఈ స్నేహం అధికం కావలసి ఉన్నదని అన్నారు.

అలీగఢ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాకిర్ హుసేన్ ఈ సంఘస్థాపన అధ్యక్షులు. నేటి ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించినది వీరే. ఇది హయిద్రాబాద్ హజ్ కమిటీ బయలులో జరిగినది.

ఆఫ్ఘనిస్థాన్ ఉపప్రధాని విదేశాంగమంత్రి సర్దార్ మహమ్మద్ నైమ్ ఖాన్, వివిధ రాయబారవర్గ ప్రతినిధులు, కాశ్మీర్ ప్రధాని బక్షీగులామ్ మహమ్మద్ సర్దార్ మణిక్కర్, వివిధ పార్టీల ఎం. పి. లు ఈ సమావేశానికి హాజరయినారు. ఈ సమావేశం కల్నల్ నాసర్‌కు సన్మానాన్ని జరుపుటతో ప్రారంభమయినది. డాక్టర్ జాకిర్ హుసేన్ శతాబ్దాల భారత ఈజిప్టు దేశాల స్నేహాన్ని వివరించారు. ఈ సంబంధాలు ఆర్థిక దోపిడి లేక రాజకీయ ప్రాబల్యానికి సంబంధించినవి కావని ఇప్పటికూడా ఇవి దోపిడికి దూరమైన ఆఫ్రికా ఆసియాల నిర్మాణానికి కృషి చేయగలవని అన్నారు. ఈ ఇండియా ఈజిప్టు మిత్రత్వసంఘం విద్యార్థులను ఉపాధ్యాయులను రెండు దేశాలమధ్య పరస్పరజ్ఞానగలదని ఒక దేశాన్ని మరొక దేశం తెలుసుకొనుటకై ప్రదర్శనల ఏర్పరచగలదని వీరు తెలిపారు.

కల్నల్ నాసర్ క్లుప్తంగా మాట్లాడుతూ, తమ ప్రభుత్వం మరి మూడు ఉభయ దేశాలమధ్య స్నేహ సౌహార్దాలు ఇనుమడింప చేయుటకుతోడ్పడగలదని ఈ దేశాల స్నేహం ఇటీవల ఇవి చేసుకొన్న స్నేహ ఒప్పందంలో ప్రస్ఫుటించినదని పేర్కొన్నారు.

బాండుంగ్ మహాసభ ముందు కాక దానితర్వాత ఈ సంఘప్రారంభించబడటం సంతోషించ దగినదని అన్నారు నెహ్రూ. ఈసంఘ స్థాపనకు కారణమైన స్నేహభావం వృద్ధిచెందాలని కాంక్షించారు. వీరిఆకాంక్షకు శుభసూచకంగా వర్షపు జల్లుకూడా కురిసినది. [యు.పి.ఐ]

దేశ్‌ముఖ్ దంపతుల రాక

మే 8వ తేదీన హయిద్రాబాదుకు

హయిద్రాబాద్, ఏప్రిల్ 28

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ మరియు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ మే 8 వ తేదీన ఢిల్లీనుండి హయిద్రాబాద్‌కు వస్తున్నారు. వీరు ఇక్కడ రెండు రోజులపాటు ఉండగలరు. ఇంకా సి. డి. దేశ్‌ముఖ్ కార్యక్రమమేమిటో తెలియరుగాని శ్రీమతి దుర్గాబాయి మహిళా సంక్షేమ కేంద్రాలను పరిశీలింపగలరు. ఒక పిల్లల మేలాను తెలుపగలరు. ఇక్కడి నుండి వీరు మద్రాస్ వెళ్ళుతారు. [యు.పి.ఐ]

హయిద్రాబాద్ నగరంలో

క్రొత్తగా ఎలక్ట్రిక్ కనెక్షన్లకు దరఖాస్తుల పరిశీలనకై ఏర్పరచబడిన స్పెషల్ సర్వీస్ కమిటీని ప్రభుత్వం రద్దుచేసినది. [యు.పి.ఐ]

ఇండియా - ఈజిప్టుల స్నేహం

వరుడి నిరబంధం

అహ్మదాబాద్, ఏప్రిల్ 28

ఆచారం ప్రకారం పెండ్లి పందిరిలోనికి వెడుతూ దుష్ట ప్రచార బారినుండి తప్పించుకోవడానికి ఖడ్గాన్ని ధరించిన ఒక మార్వాడివరుడు పోలీసుల బారినుండి మాత్రం తప్పించుకొనలేక పోయాడు.

ఆ వరుడు పెండ్లిపందిరిలోనికి వస్తుండగా "అక్రమంగా అవసరమైన దానికంటె పెద్ద కత్తి"ని కలిగిఉన్నందుకుగాను పోలీసులు అభ్యంతరం తెలిపినారు.

వరుడిని పోలీసుస్టేషనుకు తీసుకొనివెళ్ళి అక్కడ కత్తి తీసివేసుకొన్నారు. కాని పెండ్లి చేసుకోవడానికిగాను జామీనుపై విడుదల చేశారు.

తుంగభద్రప్రాంతపు విద్యార్థి శిబిరాలు

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

రాయచూర్, ఏప్రిల్ 23

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతములో ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేడు విద్యార్థుల క్యాంపులకు ప్రారంభోత్సవం చేశారు. ఇరిగేషన్ డబ్ల్యు. డి. మంత్రి డాక్టర్ బి. ఎస్. మేల్‌కోటే అధ్వర్యములో పనిచేయగలవు. ఈ శిబిరములలో విద్యార్థులు రెండు నెలలపాటు పనిచేస్తారు. ప్రతి క్యాంపులో పందముంది కార్యకర్తలు వీరిపై ఒకశిక్షక ఉపాధ్యాయుడు ఉంటారు. ప్రజల్లో సేవాభావాన్ని కలిగించడం కాయకష్టం చేయడం చేయడం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడం ఇవీ వీరు నిర్వహించే పనులు.

సందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి బోర్డు

ఆంధ్ర హైద్రాబాద్ కేంద్ర ప్రతినిధులతో త్వరలో ఏర్పాటు

హైద్రాబాద్, ఏప్రిల్ 28

నిర్ణీతకాలంలో సందికొండ ప్రాజెక్టు పనిని పూర్తి చేయుటకై ఆంధ్ర, హయిద్రాబాద్ మరియు కేంద్రప్రభుత్వ ప్రతినిధులతో ఒకబోర్డు ఏర్పరచబడగలదని తెలియుచున్నది. ఇది జాంనిర్మాణాన్ని సూపర్‌వైజ్ చేయగలదు.

ఆంధ్ర, హయిద్రాబాద్ ప్రభుత్వాలు ఈబోర్డు నిర్మాణానికి ఉపక్రమించడము కాక కాలువత్రవ్వకంపనిని స్వంతంగా చేసుకొనగలవు. హయిద్రాబాదువైపు 108 మైళ్ళ కాలువ, ఆంధ్రవైపు 140 మైళ్ళ కాలువ త్రవ్వబడగలదు.

ఈ ప్రాజెక్టుకై రు. 122 కోట్లు వ్యయం చేయబడుతుంది. దీనితోలుత భారత ప్రభుత్వం భరించగలదు. ఈ ప్రాజెక్టునిర్మాణానికి భారతప్రభుత్వం కొన్ని షరతులను సూచించింది. వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అంగీకరించాయి. సందికొండ ప్రాజెక్టుకింద 23 లక్షల ఎకరాలభూమి నీటివ్యవస్థలోకి రాగలదు.

హయిద్రాబాదు ప్రభుత్వం ఈప్రాజెక్టుకు అవసరమైన సన్నాహక పనుల అప్పుడే పారంభించినది.

(ఎ-ఎన్-ఎస్)

మున్సిఫ్ మేజిస్ట్రేట్ తొలగింపు

అవినీతి నేరములపై

హయిద్రాబాద్, ఏప్రిల్ 28

హయికోర్టు సిఫారసుపై హయిద్రాబాద్ ప్రభుత్వం మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఖాజా మొయినొద్దీన్‌ను సర్వీసు నుండి తొలగించినది. ఇతని తొలగింపును గూర్చి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌తో విచారింపబడినది కూడా.

డిపార్టుమెంటల్ విచారణవల్ల ఇతనిపై చేయబడిన అవినీతి లంచగొండితనాలు రుజువయినవని తేల్చినది. [యు.పి.ఐ]

చౌ ఎన్ లై

రంగూన్, ఏప్రిల్ 28

కమ్యూనిస్టుచైనాప్రధాని చౌఎన్‌లై నేటిమధ్యాహ్నం రంగూన్‌కువచ్చారు ఇతని రాక పూర్వనిర్ణయాన్ని అనుసరించి జరిగినదికాదు. (యు-పి-ఐ)

అస్పృశ్యతా నేరముల బిల్లుకు ఆమోదం

లోకసభలో సుదీర్ఘ చర్చతర్వాత

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్ 28

అస్పృశ్యతా నేరముల బిల్లును ఎనిమిదిగంటల లోగా ఆమోదించవలసి ఉండగా మరొక రెండుగంటలు పొడిగించవలసియాన్ని తీసుకొని లోకసభవారు ధ్వనిమతాన్ని సుహృద్భావ వాతావరణములో ఈ బిల్లును ఆమోదించినది.

హోంమంత్రి పండిత్‌పంత్ ఈ బిల్లును ఒక సంఘ సంస్కరణ దృష్టిగా భావించాలని అస్పృశ్యతాచరణ ముట్టించడానికి అంతతోడ్పడాలని కోరారు. ఈ బిల్లు ఆన్ని సాంఘిక అసమానత్వాల నిర్మూలనకు ఉద్దేశిస్తున్నదని వీరు తెలిపారు.

సభ ఈబిల్లు మొత్తం 12వ క్లాజుపై ప్రతిపాదనయిన సవరణను ఆమోదించినది. ఈ సవరణ చేయబడే నేరములకు ఎక్కువశిక్ష లభించవచ్చని షెడ్యూల్డు తరగతులవారికి కొనసాగించబడిన రక్షణను ఇస్తున్నది.

పంత్ షెడ్యూల్డు తరగతుల సహనశీలతను ప్రశంసించారు. ఎన్నో అసంతృప్తులు ఇబ్బందులు కల్పించబడినా ఓర్చుకుంటూ క్రమశిక్షణను మార్చుకొనక పోవడం అపూర్వమైన విషయం. మనస్తత్వాన్ని మార్చుకొని ఎంత మార్పుకైన సాంఘిక స్థితిగతులు ఏమీ మారవని గమనించి వీరు యీవిధంగా ఓపికపట్టారుఅని అన్నారు.

వివిధక్లాజులకు కొన్ని పదసంబంధమయిన మార్పులు అంగీకరించబడినవి. దీనితర్వాత హైదరాబాదు రాష్ట్రమునుండి ఈపలితాంతాలకు ఎగుమతి చేయబడే కొన్నివస్తువులపై పన్నులు వేయుట వసూలుచేయుటను క్రమమైనదిగా చేస్తూ ప్రవేశపెట్టబడిన బిల్లుపై స్వల్పతర్క జరిగిన తర్వాత సభ ఆమోదించినది.

లోకసభ సమావేశం శుక్రవారము నాటికి వాయిదా వేయబడింది.

సాయుధ దొంగల విహారం

గోధ్రా, ఏప్రిల్ 28

సుమారు 20మంది సాయుధదోపిడి దొంగలు యిక్కడకు దగ్గరలో గల పండేలి గ్రామంపై దాడిచేశారు. చిరాబాయ్ అనేవాని యింటిలోపడి అతని, అతని కుమారుని తీవ్రముగా గాయపరిచిన తర్వాత ఒట్టలు, రొక్కం ఆభరణాలు గల రెండు పెట్టెలతో పరారియినారు. ఆ యింటినుండి ఒక రైఫిల్‌కూడ తీసుకొనిపోయారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

సైగాన్‌లో సాయుధ ఘర్షణ

దాదాపు నూరుగురు మృతి

సైగాన్, ఏప్రిల్ 28

నేడు సైగాన్‌లో రేగిన పోరాటంలో దాదాపు వందమంది సైనిక వ్యక్తులు మరియు పౌరులు మరణించారని నిశ్చయించబడుతున్నది.

బోలోన్‌లో వియత్‌నామీస్ జాతీయ సైనికవర్గాలు మరియు బిన్ యిన్ సాయుధదళాల సెక్టేరియన్ మధ్య యీ పోరు ప్రారంభమయినది. ఈ పోరు క్షణంలో నగరమంతా వ్యాపించింది. ట్యాంకులు స్కిహైస్కూలు ముందు పోరాటము తీవ్రంగా జరిగింది. ఈఘర్షణ ఒక రోజుగా తయారైనది.

చౌ ఎన్ లై

ఘనమైన వీడ్కోలు

బాండుంగ్ నుండి పెకింగ్‌కు వెళ్ళుతున్న సందర్భంలో

జకార్తా, ఏప్రిల్ 28

స్వదేశానికి వెళ్ళుతున్న చైనా కమ్యూనిస్టుప్రధాని చౌఎన్ లైకు ఇండోనేషియాలోని చైనీయులు మరియు ఇండోనేషియా అధికారులు ప్రత్యేకమయిన వీడ్కోలునుఇచ్చారు.

పెకింగుకు విమానం బయలుదేరేముందుగా చౌ ఎన్ లై ఇటీవల చేసుకొనబడిన చైనా ఇండోనేషియాఒప్పందము నుంచి ఫలితాలలుగచేసి చైనా ఇండోనేషియా ఫలితాల సంబంధాల దృఢతరం చేయడంలో తోడ్పడినదని పేర్కొన్నారు.

ప్రత్యేకమయిన వీడ్కోలు ఇచ్చి గౌరవింపబడినప్పటికి బాండుంగ్ సమావేశానికి వచ్చిన వారిలో చౌ ఎన్ లై ఒక్కరే. విమానాన్ని ఎక్కేముందు మిస్టర్ లై సైనిక విన్యాసాన్ని తనిఖీ చేశారు.

గతరాత్రి చైనా ప్రధాని అధికారిక కార్యాలయంలో ఇచ్చినవిందుకు ఇండోనేషియా అధ్యక్షులు డాక్టర్ సోకర్నో హాజరైనారు.

చైనీస్ ప్రధాని ఇండోనేషియా ప్రధాని అలీశాస్త్రామిజోజోను చైనా కు రమ్మనమని ఆహ్వానించాడని మిస్టర్ జోజో ఈఆహ్వానాన్ని అంగీకరించాడని తెలుస్తున్నది. యు-పి-ఐ

అధికఓరిమిగల కల్నల్ నాసర్

ప్రధాని నెహ్రూ ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఈజిప్టు ప్రధాని కల్నల్ నాసర్‌కు అధికమయిన ఓపికగలదని ప్రధాని నెహ్రూ నేడు పొగిడారు.

నాకు ఎట్టి యోగ్యతలుఉన్నా ఈ ఒక్కటి మాత్రం లేదని అనుకుంటూ ఉంటానని అది వాస్తవమని నెహ్రూ అంగీకరించారు.

నెహ్రూ ఇక్కడ ఈజిప్టు ప్రధాని పాల్గొన్న సమావేశంలోమాట్లాడుతూ బాండుంగులో క్లిష్టమయిన సమస్యలు తలెత్తినప్పుడల్లా కల్నల్ నాసర్ ఓపికతో వాటిని సరిదిద్దేవాడని అన్నారు. వివాదాస్పదమైన సమస్యల చర్చించుటకు ఏర్పరచబడిన కమిటీ అధ్యక్షుడు కల్నల్ నాసర్. నా బోటి వారు అట్టి కమిటీల సభ్యత్వానికి అనర్హులు: నాకు తగినంత ఓపిక లేదు కాబట్టి నా అట్టికమిటీలలో నేనుతీసిన వాటి వ్యవహారాలు మరింత క్లిష్టమయ్యేవి అని తెలిపారు. (యు.పి ఐ)

సిక్కింలో హైకోర్టు స్థాపన

మహారాజా నిర్ణయం

కాలింపాంగు, ఏప్రిల్ 28

సిక్కిం మహారాజా ఒక పత్రికా ద్వారా సిక్కింలో హైకోర్టుస్థాపనకు నిర్ణయాన్ని ప్రకటించారు. ఇందులో హైకోర్టు అధికారాలు న్యాయ పరిపాలన విభజింపబడినది. యు-పి-ఐ

అణ్వస్త్ర పాటవ పరిశీలన

బ్రిటన్ పూనుకోదని మాక్మిలన్

బ్రిటన్, ఏప్రిల్ 28

మానవ జీవితాలపై ప్రమాదకర ప్రభావాన్ని పడవేసే అణ్వస్త్ర పాటవ పరిశీలనలకు బ్రిటిష్‌ప్రభుత్వం పూనుకోదని బ్రిటిషు విదేశాంగ మంత్రి మాక్మిలన్ నిన్న కామన్స్‌సభలో బాహాటంగా తెలిపారు. అమెరికామాత్రం అణ్వస్త్ర పాటవ పరిశీలనకై అన్ని విధాల జాగ్రత్తలూ తీసుకోబడగలదని ప్రకటించినా దాని రహస్యాలకై ఉద్దేశం కలిగి ఉందో తనకు తెలియదని అతడన్నాడు.

బ్రిటిష్ దీవులపద్దఱంగే అణ్వస్త్ర పరిశీలనను నిషేధించరాదన్న పార్లమెంటు కార్మిక ప్రతినిధి హెక్టార్ హుగెస్ ప్రశ్నించగా మాక్మిలన్‌పై సమాధానమిచ్చారు.

ఆంధ్రశాసన సభ

సమావేశం ముగింపు

కర్నూలు, ఏప్రిల్ 27

గవర్నర్ ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత త్రొత్త ఆంధ్రశాసన సభ ప్రథమసమావేశం నేటితో ముగిసినది.

ఎమ్. రాజేశ్వరరావు అభినందన ప్రతిపాదనకు చేయబడిన సవరణలు ఉపసంహరింప బడడమో ఓటుకుపెట్టి తీసివేయడమో జరిగినది.

నేడు ఆంధ్ర శాసనసభ ఏకగ్రీవముగా డిప్యూటీ స్పీకర్ పదవికి శ్రీ కల్లూరు సుబ్బారావుగారిని ఎన్నుకొన్నది. (యు. పి. ఐ)

షేక్స్‌పియర్ పుస్తకాల దొంగ!

సికింద్రాబాద్, ఏప్రిల్ 28

సికింద్రాబాద్ రైల్వే ప్లాటుఫారంమీద షేక్స్‌పియర్ పుస్తకాలు-దాదాపు 100రూపాయల విలువగలవి గల పొర్టెలు దొంగిలించి ఎత్తి య్యబడిన నాతనిని అరెస్టుచేశారు. (ఎఎ.ఎస్)

ఆలిండియా రేడియో

అధికారిపై విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ప్రభుత్వపు పనిపై అమెరికా వెళ్ళి తిరిగివస్తూ ప్రభుత్వపు సొమ్మునిచెల్లి కస్టమ్స్ పన్నుకట్టకుండా అమెరికా నుండి ఫోర్డుమెర్క్యురీ సెలూన్‌కారును తెచ్చుకున్న ఒక ఆలిండియా రేడియో అధికారిమీద విచారణ సాగుతున్నదని నిన్న రాజ్యసభ హైకాన్స్‌లిల్లు చర్చ సందర్భంలో రిసెన్యూమంత్రి ఎం.సి. శెలా తెలిపారు.

29 వ తేదీన ఘనమైన వైద్యుని రాక!

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతులు ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు హైద్రాబాదుకు వచ్చుచున్నారు.

ఢిల్లీ, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, చెంగుపూర్, మైసూర్, కోయంబుత్తూరు, మధుర, తిరుచునావల్లి, సేలం, పాలఘాట్, కాలికట్, ఎర్నాకులం, కొత్తయామ్, త్రివేంద్రం, తిరునల్వేలి, హాయిద్రాబాదు.

ప్రతినెల 29 వ తేదీన.

తాజ్ కృష్ణా హోటల్.

కింగ్‌కోఠీరోడ్, ఫోన్. 5591.

ఉ॥ 7-30 నుండి 12-30వరకు సా॥ 4-0 నుండి 7-30 వరకు వారిని కలుసుకొని సలహా పొందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్నకల్ప" వాడండి.

రవళి, రత్నములు, ముత్యములు వగైరాలు వచ్చు, గోమేధికము, నీలము, నీలమణి, వగైరా; తొమ్మిది విలువగల రాళ్ళు కలసినది.

అన్నిరకములయిన స్వల్ప మరియు దీర్ఘవ్యాధులు పోవుటకు వాడండి. సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఈ మందును ఉపయోగించండి.

అన్నిక్యాంపుల అడ్రసులకు మరియు ఉచిత లిటరేచరుకొఱకు c.d.

మే నే జరు

నవరత్నకల్ప ఫార్మసి జలంధర్ (సిటి) ఇండియా గ్రామ్స్‌నవరత్న. ఫోన్ 401

తన్నుతి నం॥ వైశాఖ శు॥ అష్టమి.

సామ్యయోగ తత్వజ్ఞానము -

సమాజంలో అధికార పూర్వకశాసనం ఎవ్వరిచేతా వుండరాదు. సద్విచారము యొక్క అనుశాసనమే వర్ధిల్లవలెను. వ్యక్తికి గల శక్తియుక్తులన్నియు సమాజపు సంపత్తి కావలెను. సమాజం వైపునుంచి, వ్యక్తి వికాసమునకు మహదవకాశం వుండవలెను. చిత్తశుద్ధితో, సమాజంలో ఎవ్వరేగానీ తమ శక్తి యుక్తులద్వారా చేయగల సేవల నైతిక, సామాజిక, ఆర్థిక మూల్యములు సమానములు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఏప్రిల్ 29

శుక్రవారము

బాండుంగ్ మహాసభ

బాండుంగ్‌లో జరగిన 29 ఆసియా-ఆఫ్రికాదేశాల మహాసభ చరిత్రాత్మకమైనది. భిన్నాభిప్రాయాలుగల యిన్ని దేశాల ప్రతినిధులు ఒకచోట సమావేశమై మిక్కిలి తక్కువ సంఘర్షణతో అనేక విషయాలపై యేకాభిప్రాయానికివచ్చుట యీ మహాసభ యొక్క గౌరవాన్ని యెన్నో రెట్లు అధికంగావిస్తున్నది. ఏకాభిప్రాయాలుగలిగి యేకకూటమికి జెందిన రాజ్యాల ప్రతినిధులు సమావేశమై సుహృద్భావంతో సమస్యలను చర్చించుకొనుట అతిసులభం. కాని దూరంనుంచి ఒకరొకరిని చూచి మరొకరు అనుమానపడే రాజ్యాలు సమావేశమగుటే కష్టం. ఏదోవిధంగా సమావేశమైనను సంఘర్షణ వడకపోవుట సాధ్యంకాదు. ఇట్టి పరిస్థితిలో 29 రాజ్యాల ప్రతినిధులు సుహృద్భావంతో మహాసభలోపాల్గొని దానిని జయప్రదంకావించుట నిజంగా చరిత్రాత్మకమైన విషయమే.

మహాసభ అనంతరం సంయుక్త ప్రకటనలో వెలువరించిన విషయాల ప్రభావం కేవలం ఆసియా — ఆఫ్రికా రాజ్యాలమీదనే గాక యావత్ప్రపంచంపై పడగలదు. అందుచే యీ మహాసభవల్ల ప్రపంచశాంతికి దోహదం కలిగిందని చెప్పవచ్చును.

ఐక్యరాజ్యసమితివలె నొక స్థిరమైన కార్యాలయాన్ని యేర్పాటుజేయుట తమ అభిప్రాయంకాదని ముందుగానే కొన్ని రాజ్యాలు ప్రకటించియుండెను. కాని తరువాత జరిగిన నిర్ణయాలవల్ల కొద్దిపాటి సిబ్బందిగల కార్యాలయం నెలకొల్పే అవసరమేర్పడినట్లు తెలుస్తున్నది. అన్ని రాజ్యాలతో సంప్రతించి ద్వితీయ సమావేశపు కాలమరియు స్థల నిర్ణయం చేయాలని సంయుక్తప్రకటన తెలియజేస్తున్నది.

బాండుంగ్ మహాసభలో పాల్గొన్న దేశాలన్నింటికి ఐక్యరాజ్య సమితిలో ప్రాతినిధ్యం లేదు. సిలోన్, జపాన్, కమ్యూనిస్టు చైనా, నేపాల్ మున్నగు రాజ్యాలకింతవరకు ఐక్యరాజ్య సమితి సభ్యత్వం లభించలేదు. అందుచే సభ్యులుగా నున్న రాజ్యాలు యితరుల యోగక్షేమాలను వాణిజ్య వ్యవహారాలను కాపాడవలసి యున్నది. ప్రపంచశాంతి పరిపోషణ విషయంలో ఆసియా-ఆఫ్రికా రాజ్యాలు కలిగి యున్న సదభిప్రాయాలు తత్సాధనకై వారిలోనున్న ఆతురత బాండుంగ్ మహాసభ వల్ల స్పష్టమైనది. పాకిస్థాన్ ప్రధాని చెప్పినట్లు చైనా ప్రధాని చౌ ఎన్ లై ప్రదర్శించిన వైఖరి ఎంతోమంది అనుమానాలను దూరముచేయుట మిక్కిలి హర్షింపదగినవిషయం.

బాండుంగ్ మహాసభ సందర్భంలో వివిధదేశాలు అనధికారంగా వేర్వేరు సంప్రదింపులవల్ల కొన్ని విషయాలు తెల్సుకో గలిగినవి. కేవలం సైనిక ఒడంబడికలు జరుపుకొనుటకు అలవాటుపడిన పశ్చిమరాజ్యాలకిది రుచింపకపోవచ్చును. కాని శాంతి సాధనకై అమూల్యమైన సేవ జరిగినదని చెప్పుట అతిశయోక్తి కాజాలదు. ఫార్మోజా విషయము చర్చించుటకు సంసిద్ధతను వెల్లడించి చౌ ఎన్ లై బాండుంగ్ సమావేశ ప్రాముఖ్యమును యినుమడింప జేసినారు. పశ్చిమరాజ్యాలిదే ధోరణి నవలంబించినచో ప్రపంచశాంతి కెట్టి భంగము వాటిల్లబోదని ఊహించవచ్చును.

సభ్యులు విజిటర్ల గ్యాలరికిపోవచ్చునా

రాజ్యసభలో రూలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

రాజ్యసభ సభ్యులు (లేదా విశాఖ సభ్యులుగాని) విజిటర్ల గ్యాలరీలోనికి వెళ్ళకూడదని నియమము లేదుగాని వెంటనే పని పూర్తిచేసుకొని వచ్చి తిరిగి తనస్థానంలో కూర్చొనాలి అని నిన్న రాజ్యసభ డిప్యూటీ అధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి రావు రూలింగ్ ఇచ్చారు.

శ్రీ సత్యప్రియ బెనర్జీ తాను తెచ్చిన ప్రశ్నకులలో కలిపి విజిటర్ల గ్యాలరీలో కూర్చుండి కార్యక్రమాలను చూస్తున్నందున అలా చేయవచ్చునా అని జె.ఎస్.బి. లిఖిత వేసిన ప్రశ్నపై ఆయనపై రూలింగ్ ఇచ్చారు. (యు. పి. ఐ.)

ప్రపంచానికి ఇండియా సేవ

హెలెన్ కెల్లర్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

విజ్ఞాన పట్టభద్రులతో అంధకారాన్ని జయించగల్గిన డా॥ హెలెన్ కెల్లర్ యిక్కడ ఏకైక విలేఖరులతో మాట్లాడుతూ ఇటీవలగా భారతదేశం ప్రపంచశాంతి సాధనకు తీవ్రకల సడలింపునకు ఎంతో పనిచేసిందనీ ఇదే ఇండియా ప్రపంచానికి చేసిన సేవ అనీ అభిప్రాయం వెల్లడించింది.

74సంవత్సరాల వయస్సుగల అంధ బధిర విజ్ఞాని హెలెన్ కెల్లర్ 9 వారాలపాటు ఇండియాలో పర్యటించింది. నేడామె లాహోర్‌కు వెళ్ళి పాకిస్థాన్‌లో 15 రోజులు పర్యటిస్తుంది. పాకిస్థాన్‌నుండి ఆమె బర్మా, జపాన్, ఫిలిప్పైన్స్ పర్యటించి ఆ తర్వాత అమెరికా వెళ్ళుతుంది.

చైనా-అమెరికా చర్చలకు బ్రిటన్ మధ్యవర్తిత్వం?

డల్లెస్ ప్రకటనలను పూర్తిగా ఆమోదిస్తూ

అమెరికా విధానంపై ఐసెన్‌హోవర్ వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 28

ఫార్మోజా దీవుల్లోయుద్ధవిరమణకై కమ్యూనిస్టుచైనాతో నేరుగా సంప్రదించడానికి అమెరికాసంసిద్ధతను తెలియజేస్తూ స్టేట్ కార్యదర్శి డల్లెస్ కావించిన ప్రకటనలతో తానుపూర్తిగా ఏకీభవిస్తున్నానని విలేఖరులతో మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ స్పష్టపరిచారు. ఒక్క ఫార్మోజా విషయమేకాక ప్రపంచ సమస్యలను సడలించగల్గే వివిధ విషయంపై చైనా యీనంప్రదింపులకు అమెరికా సిద్ధమేనని ఐసెన్‌హోవర్ అన్నాడు.

తాను రక్షణమంత్రి డుల్లెస్‌తో స్వయంగా ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతున్నాననికూడా ఐసెన్‌హోవర్ పేర్కొన్నాడు గాని ఏ విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతున్నదీ ఆయన వివరించలేదు. ఇది ఎవరు ప్రారంభించినదీ కూడా ఆయన తెలుపలేదు.

డుల్లెస్, ఐసెన్‌హోవర్‌లు జర్మనీపై యుద్ధంలో ప్రక్క-ప్రక్కనే పనిచేశారు.

ఫార్మోజా విషయమై డల్లెస్ ప్రకటనలను గూర్చి ఐసెన్‌హోవర్ వివరిస్తూ జాతీయచైనా దళాలు చైనాపై దాడిచేయ దలచుకోవడంలేదు గనుక ఆ ప్రభుత్వానికి యుద్ధవిరమణ ఊరకనాటుమాత్రం మాత్రమేనని కూడా అన్నాడు. చైనాతో అమెరికాన ప్రదింపులు జరిపేట్లయితే నిర్బంధింపబడిన అమెరికా పౌరులవిషయంకూడా వస్తుందనీ డల్లెస్ ప్రకటనలకు తాను ముందుగా అంగీకారం తెలిపే ఉన్నాననీ ఐసెన్‌హోవర్ అన్నాడు.

బ్రిటన్ మధ్యవర్తిత్వం?

ప్రమాదకరమైన ఫార్మోజాదీవుల యుద్ధవిరమణ సమస్యపై అమెరికా చైనాలమధ్య సంప్రదింపులు జరిపించేందుకు బ్రిటిష్ తన్పక మధ్యవర్తిత్వానికి సిద్ధంగాఉన్నదని బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యదర్శి హెరాల్డు మాక్మిలన్ నిన్న కామన్స్‌సభలో ప్రకటించాడు కూడా. అసలు ఏయేవిషయాలుఏయే షరతులపై మాట్లాడడానికి చౌఎన్‌లై కలపెట్టాడో వివరించవలసిందిగా కూడా బ్రిటిష్‌ప్రభుత్వం పెకింగ్‌కు వ్రాసిందట.

బ్రిటిష్ ప్రభుత్వం పెకింగ్‌ప్రభుత్వానికి వివరాలు తెలుపవలసిందిగా వ్రాసిన విషయం అమెరికాప్రభుత్వానికి కూడా తెలియనట. పెకింగ్‌లో గల బ్రిటిష్ ఛార్జిడిఅఫైర్స్ హంఫ్రీ ట్రెవెల్యాన్ స్వయంగా చౌఎన్‌లైని కలిసి వివరాలు తెలుసుకోవడానికి కూడా ఉత్తర్వులుపంపబడ్డాయి. నేడు జకార్తానుండి పెకింగ్‌కు చౌఎన్‌లై చేరినతర్వాత హంఫ్రీకలుస్తాడో లేదా యీలోగానే విదేశాంగ శాఖఉన్న కాధికారులను కలిశాడో ఇంకా తెలియలేదు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి మాక్మిలన్ నిన్న అమెరికా కాయకారి విల్ డ్రాప్‌అల్ డ్రిచ్‌కికూడా ఇంటర్వ్యూ ఇచ్చాడు.

అమెరికా ప్రయత్నాలు

చౌఎన్‌లై పత్రికాప్రకటనల వివరాలను తెలుసుకోవడంలో పరాయిదేశాన్ని అందుకనియోగించడం జరుగలేదనీ అమెరికా స్వయంగానే సమాచారాన్ని తెలుసుకుంటున్నదనీ అమెరికాప్రెస్ అధికారి స్యూడెన్ నేడు తెలిపారు. వివరాలనుగురించి విలేఖరులుఅడుగగా స్యూడెన్ ఆయన పెద్దవివరాలేమీ తెలియరాలేదనీ డల్లెస్‌విలేఖరులతో అడేవరిస్థితి యిప్పుడు కూడా ఉందనీ ఇంకా ఎలాంటివి ప్రారంభంకావాలో ఆలోచించలేదనీ అన్నాడు. (యు.పి.ఐ.)

శ్రీ వి.వి. గిరి రాక

సికింద్రాబాద్, ఏప్రిల్ 28

ప్రఖ్యాత కార్మిక నాయకుడు శ్రీ వి.వి.గిరి ఈ ఉదయం రైలులో యిక్కడికివచ్చారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషనులో వివిధకార్మిక యూనియన్లప్రతినిధులు కె. సోమయాజులు, టి. జగన్నాథ్‌సింగ్, వి. శుల్లి కార్జున రావు మున్నగువారు ఆయనకు ఘనస్వాగతమిచ్చారు.

పతాదొరకని ఫైలు

సీతాఫలమండి నీటిసప్లయి వ్యవహారంపై శ్రీ కె.ఆర్. వీరాస్వామి ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 28

నుస్సాపోలీసుండి పి.డబ్ల్యు.డి. శాఖకు పోయినా ఒక ఫైలు ఒక స్కీమునకు మంజూరీ పొంది తిరిగి చేరక పోవడంతో 30 వేలమంది ప్రజలకు వివిధంగా ఇబ్బంది జరుగుతున్నదో నేడు వెంకటాపురం సహకార గృహ నిర్మాణసంఘం అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. వీరాస్వామి (ఎం.ఎల్.సి.) ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

"30 వేల జనాభాగల సీతాఫలమండి, చిలకలగూడా ప్రాంతాల్లో నీటిసప్లయి సరిగా లేదు. ప్రజలకు నీటి అవస్యకత ఎంతైనా ఉంది. ముషీరాబాద్ రిజర్వాయర్ నుండి పేరేసిస్టర్న్ ఏర్పాటుచేసి యీ ప్రాంతాలకు అదనంగా మూడు లక్షల గ్యాలన్లనీరు సప్లయిచేయడానికి సికింద్రాబాద్ మున్సిపాలిటీవారు పి.డబ్ల్యు.డి. శాఖ కాళ్ళాలికమంజూరీని పొందారు. ఇంకవరకూ బాగానేఉంది. ఈమంజూరీకి సంబంధించిన పైలు పి.డబ్ల్యు.డి. మంత్రి తాను కార్యదర్శికి పంపానని అంటాడు. కాని ఆ పైలు ఏమయిందో ఎక్కడఉందో వకా తెలియడంలేదు. ఇదంతా చూస్తే ప్రజల కష్టనష్టాలతో అధికారులు ఆటలాడుకొంటున్నారా అనిపిస్తుంది. పి.డబ్ల్యు.డి. మంత్రి ఈ విషయంలో జోక్యం కలిపించుకొని చూస్తారని కోరుతున్నాను." అని శ్రీ వీరాస్వామి ప్రకటనలో ఉంది. (ఎ ఎస్.ఎస్.)

పంచదార ఉత్పత్తి పెంపునకు అంచనా

లోకసభలో డా॥ దేశముఖ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఈ దేశ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయమంత్రి శ్రీ॥ పంజాబ్‌రావు దేశముఖ్ దేశంలో గత యేడాదికన్న యీ యేడాది సగానికి సగం పంచదార ఉత్పత్తి అధికం కాగలదని తెలిపారు. 1953-54లో పంచదార ఉత్పత్తి 10.01 లక్షల టన్నులుంటే 1954-55 లో అది 15 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా చేయబడినట్లాయన అన్నారు.

ఫ్యాక్టరీలనుండి గత సంవత్సరం నవంబరునుండి మార్చివరకు 5.38 లక్షల టన్నులు, ఈ యేడాది నవంబరునుండి మార్చి వరకు 3.47 లక్షల టన్నుల పంచదార మార్కెట్‌లోకి తేబడిందని ఆయన అన్నారు.

చెఱకుకు సీజన్ వచ్చి నవంబరులో పనిసాగిన తర్వాతనే మొత్తం పరిస్థితిని అంచనా వేసి తర్వాత వివిధదేశాలకు పంచదార ఎగుమతి విషయం ఆలోచింపబడ వలదని కూడా ఆయన అన్నారు.

ప్రపంచ యువక మహాసభ

గౌరవ అతిథిగా డా॥ జె. సి. ఘోష్‌కు ఆహ్వానం

కలకత్తా, ఏప్రిల్ 28

ఇటీవలి వరకు కలకత్తా మేయరుగా నున్న ప్లానింగ్‌కమీషనుకు సభ్యుడుగా నియమించబడిన డా॥ జె.సి. ఘోష్ జూలై 31 నుండి ఆగస్టు 14 వరకు వార్సాలోజరుగనున్న ప్రపంచయువక విద్యార్థుల ఉత్సవానికి, అంతర్జాతీయ బ్రెయిలీ కమిటీకి గౌరవ అతిథిగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించబడినారు.

ఒకవారం రోజులపాటు జరిగే ఉత్సవం మే 12 నుండి కలకత్తాలోని రంజిత్ స్టేడియంపద జరుగును.

క్రిస్టియన్ హరిజనులపై అత్యాచారాలు

భాగు అను గ్రామంలో పరిస్థితి పరిశీలనకు శ్రీమతి అమృత కౌర్ రాక

మీరట్, ఏప్రిల్ 28

ఎవరి మతాన్ని వారు నిర్భయంగా స్వేచ్ఛగా అనుసరిస్తూ ప్రచారం చేసుకోడానికి ప్రతివారికి గ్రామాల్లోని అన్ని వర్గాలవారు అవకాశాలు కల్పించాలనీ తమ తమ వర్గాలను గౌరవించి మాత్రమే ఆలోచించుకోడం కూడదనీ మత విశ్వాసాలు వ్యక్తిగతవిషయాలు కనుక బాహ్యవర్గాలకు వాటితో సంబంధం ఉండరాదనీ కేంద్రారోగ్య శాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఇక్కడ ఒక సమావేశంలో ఉద్బోధించారు.

భాగు గ్రామంలోని క్రిస్టియన్ హరిజనుల కోరికపై శ్రీమతి కౌర్ ఇక్కడకు వచ్చారు. ఈ గ్రామంలో క్రిస్టియన్ హరిజనులపై పూర్తి సాంఘిక బహిష్కరణ జరుగుతున్నట్లు, పంటల నమయంలో వారిని కూలీలకు పెట్టుకోకపోవడము, మామూలు వస్తువులుకూడా వారికి దుకాణాదారులు అమ్మకపోవడము మొదలయిన వారి కష్టనష్టాలు ఒక మెమోరాండం ద్వారా శ్రీమతి కౌర్‌కు వారు అందజేశారు. క్రిస్టియన్ హరిజనులు తిరిగి హిందువులుగా మారకపోతే సాధారణ జీవనావశ్యకాలు కూడా కల్పించమని ఆర్యసమాజం వారు బెదిరిస్తున్నారట.

చివరకు క్రిస్టియన్‌హరిజనులు పడుతున్న కష్టాలు నిజమైనవేనని సాక్ష్యమివ్వబోయిన హిందువులు, ముస్లింలపై కూడా ఒత్తిడి తేబడుతున్నట్లు విని శ్రీమతి కౌర్ ఆశ్చర్య పోయింది. సంతకములు మాడ్చుకొని అనాథలుగా జీవితాలు గడుపుకున్న హరిజన స్త్రీలనుచూసి శ్రీమతి కౌర్ వారి కష్టములకు పాలు సప్లయి కావించడానికి వాగ్దానమిచ్చింది.

డిప్యూటీ కమిషనర్ కన ప్రసంగంలో భాగు గ్రామ హరిజనులకు తగు రక్షణ కల్పించడానికి వాగ్దాన మిచ్చారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి. ఎస్.డి.ఓలు కూడా పాల్గొన్నారు. (యు-ఐ-పి)

సామ్యవాద వ్యవస్థా రీతి సమాజ నిర్మాణం

కార్యకర్తలకు శ్రీ జె. బి. ఉద్బోధ

కొత్తగూడెం, ఏప్రిల్ 28

హైద్రాబాద్ రాష్ట్ర మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ జె.బి. నర్సింగరావుగార్లు గత ఆదివారం నాడు సాయంత్రం కొత్తగూడెం వచ్చారు. వీరికి కాంగ్రెస్ వలంటీర్లు, నాయకులు ఘనస్వాగత మిచ్చి రాత్రువరం నుండి కాంగ్రెస్ ఆఫీసువరకు ఊరేగింపుతో తోడ్కొని వచ్చారు.

వద్దరాత్రి కాంగ్రెస్ కార్యాలయం మ్మం జరిగిన బహిరంగ సభలో రిపబ్లిక్ ప్రసంగించారు. శ్రీ జె. బి. నర్సింగరావు గారు మాట్లాడుతూ ఆంధ్ర ఎన్నికలకు సంబంధించి హైద్రాబాద్‌లో వారి ప్రభావాన్ని గురించి తెలియజేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమలో తాము విభేదాలు తొలగించుకొని సామ్యవాద వ్యవస్థా రీతి సమాజ నిర్మాణానికి పూనుకొని కాంగ్రెస్ ఆదర్శాన్ని సాధించాలని ఆయన ఉద్బోధించారు.

సమాజాభివృద్ధికిగాను శ్రీ జె.బి. ఎక్కువ సంఖ్యలో ముందంజవేసి ప్రజాదానం కావించవలసిందిగా రిపబ్లిక్ మంత్రి ఉద్బోధించారు. ప్రజలకు తగు మార్గదర్శకత్వం సహాయం ప్రభుత్వం నుండి లభించగలదని ఆయన అన్నారు.

ఆ రాత్రి బి.సి.సి. తరఫున ఏర్పాటైన వర్కర్ల మీటింగ్‌లో కూడా పి-సి-సి అధ్యక్షుడు పాల్గొన్నారు. [యు. పి ఐ.]

కబూతరుఖానా యువకుల శ్రమదానం

హైద్రాబాద్, ఏప్రిల్ 28

కబూతరుఖానాలోని యువకులు శ్రమదానం ద్వారా శివనగర్ నుండి దూధ్‌బావులీ వరకుగల రోడ్డును సుందరమైనదిగా చేస్తున్నారు. ఈ కార్యక్రమం హైద్రాబాద్ డి.సి.సి. కార్యదర్శి ఎస్. వెంకటస్వామి, యూత్ నాయకవార్డు కాంగ్రెస్ కార్యదర్శి నత్య నారాయణగార్ల అధ్వర్యాన నిర్వహింపబడుతున్నది.

దక్షిణాఫ్రికా పట్ల ఇండియా విధానం

కలకత్తా విలేఖరుల గోష్ఠిలో భారత ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

కలకత్తా, ఏప్రిల్ 28

తాను దక్షిణాఫ్రికా ఇండియా రోపియన్లను తరిమివేయాలని కుట్ర పన్నుతున్నట్లు దక్షిణాఫ్రికా ప్రధాని కావించిన ఆరోపణను విలేఖరులు పేర్కొనగా ప్రధాని నెహ్రూ గత రాత్రి జరిగిన గోష్ఠిలో ఇలా అభివర్ణించారు:

"నా అభిప్రాయాలకు దక్షిణాఫ్రికా ప్రధాని అభిప్రాయాలకూ గల భేదం ఇంతలోనే ఉంది. మనకు నచ్చనిదిచెప్పడంతవరకు మనం ఎవరినీ దేశం నుండితరిమివేయాలనుకోడంలేదు, అనుకోముకూడా. తరిమివేయడం గాని, తరిమివేసే ప్రయత్నాలుగాని దక్షిణాఫ్రికాయే చేస్తున్నది. మన విధానం అందరకూ తెలుసు, ప్రజలకు స్వయం పాలనాధికారం కల్పించడమే మన విధానం. మిలియన్ల ప్రజలపై ద్వేషమీద లెక్కించదగిలేనంత సంఖ్య కలవారు పరిపాలన నెరపడం మనం అభినందించలేము. దక్షిణాఫ్రికాలో బహుజాతి ప్రాతినిధ్యంగల ప్రభుత్వం ఉండాలనీ అన్ని జాతులకు అన్ని అవకాశాలూ కల్పించాలనీ మనం కోరుకున్నాం, దీనితో ఎక్కువగా ఏ జాతి ఉందో ఆ జాతికే ఎక్కువ ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇండియన్లకు సంబంధించినంత వరకు వారు ఆఫ్రికాలో ఉన్నా మరేదేశంలోఉన్నా ప్రత్యేక సౌకర్యాలనూ కోరరు."

చిత్రకారుడుగా నెహ్రూ

నిన్న విలేఖరులగోష్ఠిలో కలకత్తా రాజభవన్‌లో కూర్చొని ఈజిప్టు ప్రధాని నాసిర్, ఆఫ్‌గన్ ఉపప్రధాని నయీంలు పరికల వారితో సంభాషిస్తూడగా వారు చెప్పే దేమంటూ భారత ప్రధాని నెహ్రూ ఒక కాగితం తీసుకొని ఒక మనిషిని, ఒక జ్వాలను పెన్సిల్‌తో చక్కగా చిత్రించారు. తర్వాత విలేఖరులు అభిప్రాయాలపై సంతకాలుంచమని కోరగా ఆయన నవ్వుతూ "మీరు వీటికేం జేస్తారు?" అని "అమాయకం"గా ప్రశ్నించారు.

దుబాసీగా నెహ్రూ

ఈ గోష్ఠి సందర్భంలోనే నెహ్రూ దుబాసీగా కూడా పనిచేశారు. ఆఫ్‌గన్ ఉపప్రధాని విలేఖరులకు ప్రొంచి భాషలో సమాధానాలు చెబుతుండగా ప్రధాని నెహ్రూ శాస్త్రీకంగా దుబాసీ పనిని నిర్వహించి ఆయన చెప్పేది ఇంగ్లీషులో తర్జుమాచేసి వివరించారు. అంతా పూర్తయినాక "నేను నా పనిని సక్రమంగా నిర్వర్తించానా" అని నయీంను ప్రశ్నించారు.

గార్డియన్‌గా నెహ్రూ

భారత ప్రధాని నెహ్రూ నిన్న తన విమానంలోనే ఈజిప్టు, ఆఫ్‌గన్ ప్రతినిధివర్గాలను తీసుకువచ్చినందున వారికి తాను గార్డియన్‌గాకూడా పనిచేశారు! విమానంలోకి దిగి కదలడం విమానాశ్రయంలో కారెక్కిన నెహ్రూ తెంటనే దిగి చుట్టుమూగిన జనసమూహం వైపున తిరిగి నమస్కరించి తిరిగి వెళ్ళిపోయిన ఈజిప్టు దేశాంగ మంత్రి సాలాసలీంను రెక్కపట్టుకొని తీసుకొనివచ్చి కారెక్కించి తానూ కూర్చున్నారు. తర్వాత వారు ఇనకు వెళ్ళారు. (యు.పి.ఐ)

హిప్నోటిజం వైద్య విలువ

బ్రిటన్ గుర్తింపు

లండన్, ఏప్రిల్ 28

బ్రిటిష్ వైద్యసంఘం జారీచేసిన ఒక నివేదికలో ప్రాచీన హిప్నోటిజం కళకు అపారమైన గౌరవాన్ని అందగట్టారు. రెండు సంవత్సరాల పాటు డాక్టర్లు, దంతవైద్యులు జరిపిన పరిశోధనల ఫలితంగాను, ముగ్ధుడు మానసిక శాస్త్రవేత్తలతో కూడిన కమిటీ చేసిన దర్యాప్తు ఫలితంగాను ఈ ప్రకటన జరిగింది. హిప్నోటిజంయొక్క పూర్తి వివరాలు, దానివలన లాభాలు, నష్టాలు వైద్య విద్యార్థులకు బోధించాలని సిఫార్సు చేయబడింది.

విశ్వవిద్యాలయ శాఖలు, పరిశోధన సంస్థలు ఈ విషయమై ఇతోధిక కృషి చేయాలి.

హిప్నోటిజం వైద్యంలో బాలతోడ్పడుతుందని అనేక రోగాన్ని నివారించడం, కుంగిన్న జీవి తగ్గించడంలో దీని విలువ అత్యంత ప్రముఖమైనదని పేర్కొనబడింది.

శ్రీ పోలం వీరయ్య

యాదవ్ అధ్యక్షతన అఖిల హైద్రాబాద్ రజకసంఘం తరఫున అసోసియేషన్ సికింద్రాబాద్ శాఖ ఏప్రిల్ 24న బూర్గుల రామకృష్ణారావ్ హాలులో జరిగిన సమావేశంలో ఏర్పాటుచేయబడింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఎం. బి. బి. ఎస్ ఫలితాలు

హయిద్రాబాద్, ఏప్రిల్ 28

గత మార్చిలో జరిగిన ఎం. బి. బి. ఎస్. ప్రథమ, ద్వితీయ, తృతీయసంవత్సరాలు, ఫైనల్ పరీక్షల ఫలితాలు యీక్రింద-పూర్తిగా ఉత్తీర్ణులైనవారిని ఇస్తున్నాం:

ప్రథమ:

1 2 3 4 11 12 13 14 17 18 22 23 24 25 26 27 30 31 33 34 35 37 38 40 42 44 46 47 48 51 52 53 54 55 57 58 75 76 78 79 81 82 83 84 85 87 90 91 92 95 93 98.

ఇవిధ భాగాల్లో పరీక్షకు కూర్చొని కంప్లీట్ చేసినవారు:

72 74 101 102 68 మ.

ద్వితీయ.

103 104 105 106 107 108 111 113 114 115 116 117 118 119 120 121 122 123 124 125 126 127 128 129 130 131 133 134 135 136 137 138 139 140 142 144 145 146 147 149 149 150 151 152 153 154 155 156 157 158 159 160 161 163 165 167.

తృతీయ:

168 169 170 171 172 173 174 175 177 178 179 180 183 184 185 186 190 191 192 193 195 196 198 199 200 201 202 203 204 205 207 208 209 211 213 215 217 218 241 242 245 247 248 250 251 252.

కంప్లీటు చేసినవారు:

228 230 236 237 238 239 240 253 254 255.

ఫైనల్:

260 261 264 268 269 270 271 272 275 276 280 285 286 289 295 297 326 328 330 331 332 335 336 337 339 341 342.

కంప్లీటు చేసినవారు:

258 259 303 312 315 316 317. 318 319 320 322 323 324. 325 343 344 345.

[పూర్తి పరీక్షలో కాకా అయా గ్రూపుల్లో ప్యాసైనవారి నంబర్లు స్థలాభావంవల్ల ప్రచురింపజాలకపోతున్నాం. — సం॥]

బాండుంగ్ సమావేశం

మార్షల్ టిటో ప్రశంస

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 28

"బాండుంగ్‌లో ముగిసిన ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశం ఫలితాలనుచూసి నాకు సంతోషము ఆశ్చర్యము కలిగింది. ఇది చాలా పరిగణింపబడవలసిన ముఖ్యసమావేశం. ఇన్ని సమస్యలనిది చ్చ



నూనెమరియు తలరుద్దులోషను

దితాతా ఆయిల్ మిల్స్ కం. లి॥

ఇండియన్‌సోప్ అండ్ టాయిలెట్స్‌మేక్స్ ఎసోసియేషన్ సభ్యులు.

నేటి రాత్రి నేటి రాత్రి

6 వ సంయుక్త వారము

గురుదత్ వారి

మిస్టర్ అండ్ మిసె

“55”

దర్శకత్వం: గురుదత్

సంగీతము: ఒ. పి. నాయ

నేడే 3 ఆటలు:
3—30, 6-30, 9-30

ప్యాలెస్ టాకీస్

హ యి ద్రా బా దు.

రషీద్ మెహతా అండ్ కొ. రిలీజ్;

Trupix.

రేడియో

హైదరాబాద్

[411.0 మీటర్లు 730 (కిలోసై)
శనివారం ఏప్రిల్ 30

ప్రసారము-6-50 *సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 (తె. వా.) 7-15 ఎమ్.వి. సంవత్ కుమార్ 7-45 మహానాటకోపాధ్యాయ: 8-00 (ఆం. వా.) 8-15 (హిం. వా.) 8-30 సూర్జహాన్ బేగమ్: 8-50 మహానాటకోపాధ్యాయ: 9-00 *ప్రసారసమాప్తి.

ప్రసారము- 11 12-30*రాగధారి (రి) 12-50 (రు. వా.) 1-00 ఎమ్.లక్ష్మణాచారి 1-30 వాద్యసంగీతం (రి) 1-50 (తె. వా.) 2-00 ప్రసారసమాప్తి.

ప్రసారము 5-30 గీతావళి: జి.వి. రాఘవాచారి 5-45 అష్టపదులు: ఎస్. భానుమతి 6.00 కన్నడ వివిధ కార్యక్రమము 6—30 కన్నడ జానపదగీతాలు (రి) 6 40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ.జానపదీయ: ఎస్: భానుమతి 7-00 [తె.వా] 7-15 గ్రామసీమ వచ్చేచూసానికి వ్యవసాయదారులకు సూచనలు వ్యవసాయదారుల నుండి ఈబారపు లేఖ7-45 (క. వా.) 8-00 ఆంగ్లప్రసంగం 8-15 సూర్జహాన్ బే. మ్ 8-30 మహానాటకోపాధ్యాయ: 8-45 సూర్జహాన్ బేగమ్: 9-00(ఆం. వా.) 9-15 (తె. వా.) 9-30 అఖిల భారత సంగీతకార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11-00 ప్రసారసమాప్తి.

బ్యాంకుఉద్యోగులకు అప్లోసియేషన్ ఆదేశాలు

బొంబాయి, ఏప్రిల్ 28

ఈనెలజీతాలను సేవింగ్ మెంట్ల వారి పేడే నాడు తీసుకోకుండాఆపు రునాడు వ్రాతపూర్వకమైన నిరసన తెలుపుతూ తీసుకోవలసిందిగా ఆలిండియాబ్యాంకు ఉద్యోగులసంస్థ ఆదేశ మిచ్చింది. ఏప్రిల్ నెలజీతాలు తీసుకున్నవారినుండి యికఎన్నడు ఓవర్ టైమ్‌పని చేయవలసిన కూడా వారు కోరబడ్డారు.

భారత నౌకాదళ ప్రదర్శన

బొంబాయి॥ ఏప్రిల్ 28

భారత నౌకాదళంలో గొప్పనైతికశక్తి క్రమశిక్షణ ఉన్నదని అధికారులు, కేడెట్లు తనకు నచ్చారని అమెరికా మధ్య, పాశ్చాత్యదేశదళాలకమాండర్ రేర్ అడ్మిరల్ అలెన్‌స్మిత్ భారత నౌకాదళాన్ని ప్రస్తుతించారు. మధ్యప్రాచ్యదేశాల రేవు పట్టణాల్లో ఒక వారంరోజులు పర్యటించి వచ్చిన స్మిత్‌కు మేయర్ ఎస్. కె. పాటిల్ అల్పాహారవిందు కావించారు.

క్రొత్తవైద్యకళాశాల

ప్రజలనుండి విరాళాలు

హయిద్రాబాద్, ఏప్రిల్ 28

వచ్చే విద్యా సంవత్సరంనుండి తెరువబడబోయే పీపుల్స్ మెడికల్ కళాశాల జనరల్ ఆస్పత్రికి బొంబాయి కాంగ్రెసు అధ్యక్షులు ఎస్.కె. పాటిల్ పోషకుడుగా ఉండుటకు అంగీకరించారు. బొంబాయి పౌరులవర్తన ఈ కళాశాలకు పూర్తి సహకారాన్ని ఇచ్చుటకు అంగీకరించారు.

ఈ కళాశాలకు ఇటీవల రు. 3900 విరాళంగా ఇవ్వబడినది.

మేయర్, డిప్యూటీ మేయరు, మున్సిపల్ మేజస్ట్రేట్లకు సన్మానం

హయిద్రాబాదు, ఏప్రిల్ 28

హయిద్రాబాద్ మేయర్ మహబుద్దీన్‌ఖాన్ అహ్మద్‌ఖాన్, డిప్యూటీ మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్, మున్సిపల్ మేజస్ట్రేట్ ఎస్.భోజరాజ్ గార్లకు అఖిల హైద్రాబాద్ వెనుకబడిన తరగతుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీబొజ్జంనరసింలు అసోసియేషన్ కార్యాలయంలో సన్మానం జరిపారు.

శ్రీభోజరాజ్ మున్సిపల్ మేజస్ట్రేటుగాను, శ్రీముదిరాజ్ డిప్యూటీ మేయరుగను ఏర్పాటు కావడంవల్ల వెనుకబడిన తరగతులవారికికూడా తగు సావకాశాలు కల్పించగల వాతావరణాన్ని సూచిస్తున్నదనీ అవకాశాలిస్తే వెనకబడిన తరగతులవారుకూడా తమ శక్తిసామర్థ్యాల్లోఎవరికీతీసిపోరని నిరూపించుకుంటారనీ త్వరలోఅన్ని జీవన రంగాల్లోను వెనకబడినతరగతులవారికి తగు ప్రాతినిధ్యం ఇవ్వబడగలదని ఆశిస్తున్నాననీ శ్రీ బొజ్జం నరసింలు అన్నారు. మేయర్ మహబుద్దీన్‌ఖాన్ ఆయన అభినందించారు.

మహబుద్దీన్‌అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ కాలక్రమేణా ప్రజల్లో పేద ధనిక తారతమ్యాలు అల్పీన తారతమ్యాలు తొలగగలవని అన్నారు. శ్రీముదిరాజ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వైపు చూపుచున్న నిర్లక్ష్యాన్ని విమర్శించారు.

శ్రీభోజరాజ్ తనకు జరిపిన యీ సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రపునర్వ్యవస్థీకరణసంఘం

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

1955 మే నెలలో త్రిపురా, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాలులలో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణసంఘం పర్యటిస్తారు.

మే 3వ తేదీన అగర్తలాలోను, 4 వ తేదీన సిల్చారాలోను, 5,6 తేదీలలో ఇంఫాల్‌లోను, 7వ తేదీన కోహిమాలోను, 8,9 తేదీలలో షిల్లాంగ్‌లోను, 10,11 తేదీలలో గౌహతీలోను, 16వ తేదీన గోల్పారాలోను 17వ తేదీన తూరావద్ద, 19వ తేదీన ఘుబీవద్ద, 20వ తేదీన కూచ్ బీహారులోను, 21,22 తేదీలలో దార్జిలింగులోను యీసంఘంవారు సమావేశాల నేర్పాటుచేస్తారు.

ఈరాష్ట్ర సరిహద్దు రేఖనని ప్రాంతంలో, మార్గెరిటా, లీడోలను మే 13 వ తేదీన, పాసీఘాట్, జీరో, అలాంగ్‌లను మే 14, 15వ తేదీలలోను యీ సంఘం పర్యటిస్తారు.

పాట్నా విశ్వవిద్యాలయ చికిత్సాకేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

పాట్నా విశ్వవిద్యాలయంలోగల 8 వేలమంది విద్యార్థులకు అవసరమైన వైద్యసౌకర్యాలతో 24 పడకలుగల ఆరోగ్యకేంద్రం ఏర్పాటుపుతున్నది. పాఠశాలలకు, విశ్వవిద్యాలయోద్యోగులకు కూడా యిందులో చికిత్సలభిస్తుంది.

ఈ ప్రపంచ విశ్వవిద్యాలయఆరోగ్యసేవా పాట్నాకేంద్రానికి బిహార్ ముఖ్యమంత్రి శ్రీకృష్ణసిన్హా మే 3న శంకుస్థాపన కావిస్తారు.

200 వ రైలింజనుకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం

చిత్తరంజన్, ఏప్రిల్ 28

చిత్తరంజన్ రైలింజన్ కర్మాగారంలో పూర్తిగా భారతీయులచే తయారైన 200 వ రైలింజన్‌ను రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు. రాజేంద్రప్రసాద్ రైలింజన్ కూతగొలుపులాగగానే అది కూతవేసి ఫ్యాక్టరీవండి బయలు దేరింది.

అనలు యీ ఇంజన్ ఫిబ్రవరికే తయారైపోయిందని కర్మాగారజనరల్ మేనేజర్ శ్రీకిష్ణల్‌సింగ్ తెలిపారు.

లేఖావళి

పోస్టాఫీసు అవకతవకలు?

ఆర్యా!

ప్రజాస్వామిక ప్రభుత్వం యొక్క ఉన్నతిలోటు, ఏదోఒక అభిప్రాయభేద కారణంగా ప్రభుత్వోద్యోగులకు కూడా పోస్టువిషయంలో నష్టం కలిగించుటయనునది ఎంతవరకు సమంజసమో మీద్వారా పై పోస్టుఅధికారుల దృష్టికి వచ్చుటకై ఈ కింది విషయములను వ్రాయుచున్నాను.

ఏప్రిల్ 2వ తేదీన ఒక రిజిస్టరీ ఈ [విడుమూరుల శా॥ జనగామ) పోస్టాఫీసులో చేయబడినది. అది అత్యవసరంగా డి. ఐ. జి. యస్ గారికి అందాల్సిన పాఠశాలా వార్షిక నివేదిక. అందాల్సిన సమయానికందక 15 వ తేదీనాడు పై అధికారి ఆగ్రహంతో నష్టం కలిగించాల్సిన పరిస్థితి ఏర్పడినది.

అనలు ఈ రిజిస్టరీ ఇచటనుండి పోకపోవడానికూడా కారణం కలదు. ఏమనగా, మాయొక్కరిజిస్టరీ రసీదు నెం. 32 ఎవరో అదృష్టహీనుడు (31) వ నెంబరు రసీదుతో 50/రూపాయలు మనియార్డర్ చేశాడు. అది పోస్టుమాస్టరుగారి స్వంత అవసరాలకు వినియోగపడ్డాయి. కాబట్టి 31, తోపాటు 32ను కూడా అప్పగించబడింది.

ఈ అవకతవకలు క్రొత్తవి కావు. ఎన్నోసార్లు ఎంతోమంది పేదవాళ్ళ మనియార్డర్లు వాడుకొని ఎన్నడో తన చేతికి వచ్చినప్పుడు ఎన్నో వెకలపాట్లేకి ఇవ్వడం జరుగుతోంది. ఇంతవరకు గ్రామస్థులు నోరెత్తకపోవడానికి కారణం ఆయన గ్రామపట్వారీ కుమారుడైనందుననే కాని మేముకూడా ఎట్లు ఉపేక్షించాలో తోచుటలేదు.

కావున పై అధికారులీవిషయంలో విచారణ జరిపి సమర్థుడైన మరియొక వ్యక్తిని, నియమించెదరని ఆశించుచున్నాను.

ఇట్లు
ప్రధానోపాధ్యాయుడు.
ది.23-4-55.విడుమూరుల శా॥జనగామ

బొంబాయిలో ఆంధ్రమహాసభ

రజలోత్సవాల్లో గవర్నర్ ప్రసంగం

బొంబాయి, ఏప్రిల్ 28

బొంబాయి ఆంధ్రమహాసభ రజతోత్సవాలనందర్భంగా ఏర్పాటైన అధునాతనాంధ్ర చిత్రకళా ప్రదర్శనాన్ని పారంభిస్తూ బొంబాయిగవర్నర్ డా॥హరేకృష్ణ మెహతాబ్ అధ్యక్షత్వంలోనుండి ఏకత్వంగల యీ భారతదేశంలో ఔత్తరాహదాక్షిణాత్యవిభాగాలకుమధ్యలింకగా ఆంధ్రవని చేస్తున్నదని ఆంధ్రుల గొప్పసాంస్కృతిక పరంపర ఉన్నదనీ భారతీయ సంస్కృతిలో ఆంధ్రకు ప్రత్యేక స్థానం కలదనీ పేర్కొన్నారు.

భారతదేశంలో అధునాతన చిత్రకళ, సాహిత్యముక్రమంగా అన్ని భాషల్లో ఒకే సారిగాఅభివృద్ధికి వస్తున్నదనీ టెక్నిక్‌లలో మాత్రంకొలది పాటి భేదంగోచరిస్తుందనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రజలు, సంస్కృతినిగురించి మాట్లాడుతూ ఆయన ఆంధ్రలో ప్రతిచోట నవీనాంధ్రనిర్మాణానికిప్రోత్సాహం వెల్లివిరుస్తున్నదనీ ఆంధ్రరాష్ట్ర నిర్మాణంతోఆంధ్రసాహిత్యంమీదచిత్రకళమీదగలబాహ్యప్రభావంతగ్గిపోయి ఆంధ్ర జీవనం ప్రతిఫలించేసాహిత్య, చిత్రకళలు వెల్వడగలవని ఆశిస్తున్నాననీ అన్నారు.

బొంబాయి ఆంధ్రమహాసభ అధ్యక్షుడు శ్రీ బి.ఆర్. స్వామి గవర్నర్ నాహ్వానించారు. (యు.పి.ఐ.)

ప్రకాశంగారికి ఎదురైన సమస్య

కర్నూలు, ఏప్రిల్ 27

ప్రభుత్వ కిస్తు మినహాయింపు రద్దు విధానాన్నివ్యతిరేకిస్తూ కమ్యూనిస్టులు గవర్నరు ప్రకాశంగారికి తెచ్చిన నవరణకు ఓటుచేసేవిషయమై ఆంధ్రరాష్ట్ర మాజీముఖ్యమంత్రి 87 ఏండ్లవయస్సుగల శ్రీ ప్రకాశం పంతులుగారికి ఒక సమస్య ఎదురైంది.

పేదరైతులకు కిస్తు మాఫీచేయాలనే ప్రతిపాదనను తానే ఆంధ్రరాష్ట్రలోని వార్షికోత్సవంలో ప్రవేశపెట్టారు. తానే అకిస్తు మాఫీ రద్దుకు ప్రభుత్వం కలపెట్టడాన్ని బలపరచలేక సభలో సవరణపై ఓటింగ్‌కు డివిజన్ కోల్లు మ్రోగగానే బయటికి వెళ్ళిపోయారు. ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఈ సవరణను ప్రతిపాదించారు. [డి. ఓ. ఐ]



నేటి రాత్రి నేటి రాత్రి

4 వ వారము.

గోయల్ సినీ వారి కానుక.

‘వచన్’



తారలు: గీతాబాలి, బాలరాజ్, ఎస్. కె. ప్రేమ్, నీరు, రాధాకిష్ణ, రమేంద్ర, కుమార్.

రచన: పి. టి. ముఖరంశర్మ.

సంగీతము: రవి అండ్ చంద్ర.

రాయల్ హయిద్రాబాదు.

Trupix. శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

పాపిక్చర్స్ కానుక.

‘రూప్ బసంత్’

దర్శకత్వం: ఎ. యమ్. ఖాన్. సంగీతము: ధనిరాం.
తారలు: చిత్ర, దిల్‌జిత్, రూప్‌మాల, రమేష్ తాకూరు

తాజ్‌మహల్ యాకూత్‌మహల్
హయిద్రాబాదు హయిద్రాబా

రహత్‌మహల్ హయిద్రాబాదు చిత్రా సికింద్రాబాదు.

శ్యామ్‌సుందర్ పిక్చర్సు విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

7 వ మహత్తర వారము.

ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము

“నాగిన్”

వైజయంతిమాల యొక్క గేవాకలర్స్ నృత్యములతో.

దిల్‌షాద్ హయిద్రాబాదు.

అడ్వాన్సు బుకింగ్ ఉ॥ 11 గం॥ నుండి 1 గం॥ వరకు.



సంఘగౌరవము కొఱకు పోరాడబడెను.

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు:- నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.

దీపక్ మహల్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి
హయిద్రాబాదు. సికింద్రాబాద్. పరంగల్.

ఆటలు సమయములు: 2—30, 6-15 మరియు 9—30 గం॥.

ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

Cima.

వాడేయ్యవ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

(శర్దారుపేట్లు)

హైదరాబాద్ 27-4-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి

పత్తి	150-0-0 175-0-0
వెనక్కి	25-0-0 26-0-0
దొడ్డు కియ్యం	30-0-0 33-0-0
సెంబర్లు	33-0-0 35-0-0
పొంబర్లు కొత్తది	39-8-0 42-0-0
సొంబర్లు	45-0-0 52-0-0
మూకలు	18-0-0 23-0-0
గొట్టె కియ్యం	25-0-0 28-0-0
కందులు పెద్దవి	23-0-0 25-9-0
కందులుచిన్నవి	21-5-0
మినుములు	33-0-0 36-0-0
లంకలు	18-0-0 19-0-0
పెసలు	20-11-0 20-14-0
ఉలవలు	15-0-0 15-4-0
వెల్లం	23-0-0 27-0-0
వెల్లబొన్నలు	17-0-0 21-0-0
మిరప కాయలు	100-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొత్తది	6-0-0 8-8-0
చింతపండు	23-0-0 29-0-0
జీనుములు	19-0-0 20-8-0
తెల్లనువ్వులు	50-0-0 53-0-0
ఇలాతివలుకుచిన్నవి (నం॥13)	31-4-0
బోధన శక్కరి (నం॥13)	86-0-0
ఆముదాలు	24-12-0 25-4-0
పెద్దకందిపప్పు	33-0-0 34-0-0
చిన్న కందిపప్పు	28-0-0 29-0-0
శనగపప్పు	25-8-0 26-8-0
పెసరపప్పు	37-0-0 38-0-0
మినపపప్పు	54-0-0 55-0-0
లం[illegible]	26-0-0

16 శేర్ల మణుము

ధనియాలు	7-0-0 7-8-0

12 శేర్ల మణుము

అల్లం	7-0-0 7-8-0
రాయల్లిగడ్డ	1-4-0
పల్కీనూనె	0-0-0

40 శేర్ల మణుము

నెయ్యి	100-0-0 110-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టినవర్తకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

గ్రామ వార్తలు

జాతీయ స్వచ్ఛంద సేవకదళం

కొత్తపల్లి, ఏప్రిల్ 28

జాతీయ స్వచ్ఛంద సేవకదళంలో రిక్రూట్‌మెంటు విషయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి అధ్యక్షతన అధికారులు, అనధికార ప్రముఖుల సమావేశం జరిగింది. మే 1 నుండి జాతీయ స్వచ్ఛంద సేవకదళం శిక్షణ చేపట్టనూర్‌లో ప్రారంభం కాగలదు.

యువకులు జాతీయ స్వచ్ఛంద సేవకదళంలో చేరి శిక్షణ పొందవలసిన ఆవశ్యకతను గురించి ఆయనమాట్లాడుతూ యీదుళ్లో జేరినవారు సైన్యములో జేరాలన్న నియమమేమీ లేదనీ కాని భూకంపాలు వరదలు మున్నగు వైపరీత్యాలు సంభవించినప్పుడు వారిసేవ వినియోగించుకోబడగలదనీ ప్రభుత్వోద్యోగులుకూడా యిందులో చేరవచ్చునని తెలిపారు.

సినిమాలో స్లయిడ్ల ద్వారాను ఇతర విధంగాను ప్రచారం జరిపి యువకులను యీ దళంలో చేర్చడానికి ప్రోత్సహించే నిమిత్తం ఒక ఉపన్యాసం తయారు చేయబడింది.

(ఎ. ఎస్. ఎస్.)

బంజారా సమావేశం

ఆదిలాబాదు, ఏప్రిల్ 27

శ్రీ ఉత్తంరాథోడ్ అధ్యక్షతన దోనూలమడుగులో ఏప్రిల్ 25న జరిగిన అఖిల హయిదరాబాదు బంజారా సమావేశానికి 2వేల మంది బంజారులు హాజరయ్యారు.

అఖిల హైదరాబాదు పెట్టబడిన తరగతుల అసోసియేషన్ అధ్యక్షుడు బొజ్జం నరసింలు, సాంఘిక సేవాశాఖ అధ్యక్షుడు ఖ్వాజా అబ్దుల్ నూర్, కలెక్టర్ రామిరెడ్డి గార్లు ప్రసంగించారు.

తర్వాత సరుష్టి బిందు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

పిల్లవాడు దొరికినాడు

తాండూరు ఏప్రిల్ 7

తాండూరు కాంగ్రెస్ కార్యదర్శి యిట్లు వ్రాస్తున్నారు.

"నిన్న లేదనము ఒక పిల్లవాడు సుమారు 6 సంవత్సరాల వయస్సు గల చామనఛాయ, ఎత్తుచెంపలు, కుడి తొడపై మచ్చ, తలపై వెంట్రుకలు, నీలుగు నెమ్మోషర్టు తొడిగినాడు. ఎత్తు 36-37 ఇంచులుగలవాడు. ప్రస్తుతము ఈపిల్లవాడు తాండూరు కె. వీరయ్య గుప్తగారిదగ్గర సురక్షితంగా ఉన్నాడు. తెలుగుమాటలు వచ్చును పేరు శ్రీనివాసులు, తండ్రిపేరు గోవిందు, తులము, తల్లిపేరు, గ్రామము తెలియదు. ఈపిల్లవానితల్లిదండ్రులు లేక బంధువులు తమపిల్లవాడు నిరూపించి తీసుకపోగలరు. ఈవిషయము పోలీసుస్టేషను కైత్వేలో తెలుపబడ్డది.

చెరువు తూము సామానుల దొంగతనం

సోలీపురం, ఏప్రిల్ 27

వనపర్తి తాలూకాలో చేరిన సోలీపురం గ్రామములో నాల్గుకోజుల క్రిందట పెద్దచెరువు తూము వి కొన్ని ఇనుప సామానులు అనగా మరతాళం వేసేరెక్క, కొన్ని 3చెడీలు దొంగిలించుకపోయినారు. ఈవిషయము పోలీసు పటేలుగారు రిపోర్టు చేసినారు. ఇంతవరకు మాలు దొరుకలేదు. వర్షాలు కురుస్తే చాల కష్టముకాగలదు.

సంతాప సభ

నల్లగొండ, ఏప్రిల్ 28

నల్లగొండ జిల్లా కాంగ్రెసుకమిటీ వారు శ్రీ ఎం ఎస్ రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై భువనగిరి టి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. వెంకట్రాంరెడ్డిగారి పట్ల సంతాప సూచకంగా యీ క్రింది సంతాప తీర్మానము చేసినారు.

"యువకుడు, కార్యదీక్షాపరుడు స్వార్థరహితుడు, ప్రజా సేవకుడునగు, భువనగిరి తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడైన శ్రీ పన్నాల వెంకటరాంరెడ్డిగారి అకాల మరణమునకు సభవారు తమ హృదయపూర్వక సంతాపము తెలియబుచ్చుచున్నారు. కీర్తిశేషుల ఆత్మకు శాంతిదేహానికయని ప్రార్థించుచున్నారు. కీర్తిశేషులకుటుంబము పట్ల తమ సానుభూతి ప్రకటించుచు వారి దుఃఖములో పాల్గొనుచున్నారు."

టి. సి. సి. అధ్యక్షుల మృతికి సంతాపం

భువనగిరి, ఏప్రిల్ 28

భువనగిరి మున్సూరు వాడవాడ్డు కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన 25 వ తేదీ రాత్రి వడోజనపాఠశాల ఆవరణలో శ్రీ పి. వెంకటరామిరెడ్డిగారి అకాల మరణమునకు చింతిల్లుతూ సంతాప సభ శ్రీ పి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరుపబడినది.

ఈ సంతాపసభలో శ్రీ డి. పాపయ్య టి. సి. సి. కార్యాలయ కార్యదర్శి రెడ్డిగారినిగురించి వివరముగా తెల్పిరి.

శ్రీ పట్టం వెంకటనర్సయ్య, శ్రీ రాజరత్నం పట్టం వెంకటస్వామి ఇతర ప్రముఖులు కూడ మాట్లాడినారు. ఆత్మ శాంతికొరకు భగవంతుని ప్రార్థించి. 2 నిమిషములువారి గౌరవార్థమై నిలువబడిరి.

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సమ్మేళనము

ఖమ్మం, ఏప్రిల్ 28

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సమ్మేళనము 1 మే 1955 తేది ఆదివారం ఉదయము శ్రీ) జాలూరి వీరేశలింగం గుప్త (సికింద్రాబాదు) గారిచే ప్రారంభింపబడును. శ్రీ సుగ్గుల అక్షయ లింగంగుప్తగారు అధ్యక్షత వహింతురు.

హైదరాబాదు రాష్ట్రమునుండి, ఆంధ్రదేశమునుండి, నాయకులు, కార్యకర్తలు వచ్చుచున్నారు. కాబట్టి ఆహ్వానము చేరినవారంతా ఈ ప్రకటనే ఆహ్వానముగా స్వీకరించి సభను జయప్రదముగా చేయవలసిందిగా ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ) వీరబెల్లి నరసింహారావుగారు ప్రకటిస్తున్నారు.

భూదాన సేకరణ కృషి

నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 28

భూదాన కార్యకర్తలు శ్రీ జి. చంద్రయ్య, వై రామచంద్రమూర్తి, సి. రామాచారిగార్లు నాగరకర్నూలు తాలూకాలో పదయాత్ర సందర్భంగా 218 ఎకరాల భూమి సేకరించారు.

ఆచార్య వినోబాభావే హైదరాబాద్‌లో అడుగుపెట్టేసరికి 2 వేల ఎకరాలు ప్రోగుచేయడానికి వీరు నిశ్చయించారు. [ఎ. ఎస్. ఎస్]

ట్రంకుపెట్టె దొంగతనం

జనగాము, ఏప్రిల్ 27

రైలులోనుండి రు. 300 విలువగల వస్తువులు గుడ్డలు గల ట్రంకు పెట్టెను దొంగలించి పారిపోతున్న ఒకదొంగను పోలీసులు యిక్కడ పెన్నంజి పట్టుకొని అరెస్టు చేశారు.

రామవరం క్రీడావినోదక్లబ్

కొత్తగూడెం, ఏప్రిల్ 28

రామవరం క్రీడావినోదక్లబ్ అరవవార్షికోత్సవం సింగరేణి కాలరీల జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నర్దుండీకర్ అధ్యక్షతలో ఉత్సాహవంతంగా జరుపబడింది. అనేకమంది కార్మికులు యజమానులు, వారికుటుంబాలు హాజరైనారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ బి. కె. ఆనందరావు తనవార్షికనివేదికలో కాలరీల మేనేజమెంటు ఆర్థికసహాయానికి అభినందించి పెరుగుతున్న సభ్యులకు తమ సహాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిసంవత్సరం కొత్తగూడెం ఇల్లెందు, తాండూరు కాలరీల ప్రజల క్రీడా కార్యక్రమాలకు రు. 10,000 ఖర్చు చేయబడింది.

అధ్యక్షులు బహుమతుల ప్రదానం గావించినతరువాత ప్రసంగిస్తూ కంపెనీ కార్మికుల క్రీడాసక్తిని హర్షించదగినదన్నారు. [యు-పి-ఐ]

సిర్పూరులో అగ్నిప్రమాదం

సిర్పూరు, ఏప్రిల్ 28

ఈ ఉదయం కాగజ్‌నగర్‌లోని వెదుళ్ళ ఆవరణలో అగ్నిప్రమాదం సంభవించింది. వరంగల్, కాకుమండంలనుండి వైరింజన్లు వెళ్ళిపోతుంటలార్పాయి. నష్టం ఎంతజరిగిందో ఇంకా తెలియరాలేదు. (ఎ.ఎస్.ఎస్.)

సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టరు

హయిదరాబాద్, ఏప్రిల్ 28

సమాచార, పౌరసంబంధశాఖ డిప్యూటీ డైరక్టర్ శ్రీచందప్పబోయ్‌ను భారతప్రభుత్వ రక్షణశాఖ అండర్ సెక్రటరీగా నియమించడానికిగాను హయిదరాబాద్ ప్రభుత్వం ఆయన సర్వీసులను భారతప్రభుత్వానికి అప్పగించినదని ఒక పత్రికా ప్రకటన తెలుపుకున్నది.

భువనగిరి కమ్యూనిస్టుల ఘాతుక హత్యాకాండ

ది 23-4-55 అర్ధరాత్రి భువనగిరి తాలూకా వెనికిరాల గ్రామములో వెల్లాకి రాంరెడ్డిగారు వరి కుప్పవద్ద నుండుకొనియుండగా అజ్ఞాతకమ్యూనిస్టు చింతల యాదగిరి వంగర స్తోమలింగం వంగర రాములు జాన బీరప్ప మాల సాయం గండ్రగొట్టలితో ముఖము నరికి గుండుకర్రలతో కొట్టి చంపినారని తెలియవచ్చినది. కమ్యూనిస్టులందరు వెనికిరాల గ్రామమునుండి పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. ది 25-4-55 న తాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ పురుషోత్తమరెడ్డిగారు మొదలగు వారు వెళ్ళి విచారించిరి. ఈ గ్రామంలో సంఖ్య 2410 లోగడ కమ్యూనిస్టు అరాచకపు రోజులలో ఈగ్రామస్తులు ఒక గిర్దావారునుచంపి లేవీధాన్యపు లారీని తగులబెట్టినందున 30-000 రూపాయలు సామూదాయక జుర్మానాకనూలు చేయబడింది. ప్రభుత్వము వారు ప్రత్యేక శ్రద్ధతో తగు దర్యాప్తు కొనవలెనని కోరబడుతున్నది. [ఎ. వి]

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావు

హయిదరాబాద్, ఏప్రిల్ 28

ప్రస్తుతం రాయచూరు జిల్లాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఏప్రిల్ 29 న మహ్మద్‌నగర్, నారాయణపేటరోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆతరువాత మార్లి, దానపూర్‌లకు వెళ్ళి దనాపూర్ రోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తారు. సాయింత్రం ముఖ్యమంత్రి కంగావతి లోని బాలికల పాఠశాలకు ప్రారంభోత్సవం చేసి హాస్టల్లి, బిక్ బింకకల్ రైతుమహాసభకు హాజరౌతారు. ముఖ్యమంత్రి మే 1 న కస్తూర్బా కేంద్రాన్ని సందర్శించి జాతీయ వాలంటరీ దళానికి ప్రారంభోత్సవంచేసి ఏప్రిల్ 2 న హయిదరాబాదు తిరిగి వస్తారు.

ఐ. ఏ. సి. రేడియో ఉద్యోగుల అభ్యర్థన

హయిదరాబాద్, ఏప్రిల్ 28

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ రేడియో ఆఫీసర్ల సంఘం అభ్యర్థనల్ని పరిశీలించడానికి కేంద్ర రవాణాల శాఖామంత్రి శ్రీ జగజ్జీవనరాం హామీ యిచ్చారని సంఘ కార్యదర్శి శ్రీ శాస్త్రి అన్నారు. మంత్రివర్గసభ్యులు కొన్నితరువాత హయిదరాబాద్‌నుండి ఢిల్లీకు వెళుతూ ఈ విషయాన్ని చెప్పారు. ఐ. ఏ. సి. రేడియో ఆఫీసర్లు తమ పేకనాల నిర్ణయంపైకూడ అభ్యర్థించారు.

ఈజిప్టులో టాగూర్ నాటక ప్రదర్శనం

కైరో, ఏప్రిల్ 28

భారత రాయబార కార్యాలయం వారి సహకారంతో, కైరోలో పట్టభద్రుల సంస్థవారు యీ నెల 22 వ తేదీన టాగూర్ వ్రాసిన "చిత్ర" అనే నాటకాన్ని యింగ్లీషులో ప్రదర్శించారు. విద్యా, సాంస్కృతిక, పత్రికా రంగాలకు చెందిన ప్రసిద్ధ వ్యక్తులూ, కదిలర ప్రజలూ యీ ప్రదర్శనానికి హాజరయ్యారు. టాగూర్ రచించిన నాటకం ఈ జిల్లాలో ప్రదర్శించటం యిదే ప్రథమం.

.....

విద్యామంత్రి శ్రీ గోపాలరావుఎక్బోటే మేరిక బయలుదేరి బీడ్ జిల్లాలోని పుల్లి వైజనాథ్ పర్యటనకు వెళ్ళుతారు. ఆయన మే 11 కు తిరిగి వస్తారు.

కలకత్తాలో నెహ్రూ నానరేలకు వీడ్కోలు

కలకత్తా, ఏప్రిల్ 28

ఈజిప్టుప్రధాని కర్నల్ నానర్ అధ్యక్షస్థానం ఉపప్రధాని సర్దార్ మహ్మద్ నాయిమ్‌ఖాన్, ప్రధాని నెహ్రూ ప్రత్యేకవిమానంలో నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరినప్పుడు వారికేమనమైన వీడ్కోలు యివ్వబడింది.

ఆయా ప్రతినిధివర్గాలతోనహ ఈ నాయకులు కాండుంగ్ సమావేశానికి హాజరై గతరోజు యిక్కడికివచ్చి రాజభవనంలో ఉన్నారు.

రాజభవనంనుండి విమానాశ్రయం వరకుగల మార్గమంతటా ఉత్సాహితులైన ప్రజాసమూహం చేరియుండగా నినాదాలుచేశారు.

నానర్, సర్దార్ నాయిమ్ కారునుండి వారికి అభినందనలు తెలిపారు.

కర్నల్ నానర్ నగరాన్నిగురించి తన అభిప్రాయాన్ని తెలియచ్చుతూ తాను విమానాశ్రయంనుండి రాజభవనంకుగల మార్గంలో ప్రజల్ని మాత్రమేచూసినామైత్రి చిహ్నాలుకనిపించాయని అన్నారు. "ఈజిప్టులోని మాత్రజలంతా మీభావాలను పంచుకొంటారని మేమీయిస్తున్నాము" అని ఆయనన్నారు.

సర్దార్ నాయిమ్ పత్రికలద్వారా నగర ప్రజలకు అభినందనలు తెలియగోరుతున్నా నన్నారు.

నాయకుల్ని చూడవచ్చినవారిలో ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్, కేంద్ర కాంబినేటమంత్రి శ్రీ మెహర్చంద్ ఖన్నా ఉన్నారు.

భర్తస్థానం భార్యకు సంక్రమణ

మధ్యప్రదేశ్ ఉపఎన్నికలో

సాగర్, ఏప్రిల్ 28

మధ్యప్రదేశ్ విధానసభకు హత్తానియోజకవర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో శ్రీమతి పి ఎస్. భగత్ ప్రజాస్తోవలిస్టు అభ్యర్థి తాకూర్ లక్ష్మణ్ సింగ్‌ను ఓడించి ఎన్నికైంది.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీ పి. ఎల్. భగత్ మరణంవలన ఈ ఉపఎన్నిక జరిగింది. శ్రీ భగత్ ఆర్థికశాఖ ఉపమంత్రి కూడా ఒక ప్రమాదానికిగురియై ఆయన మరణించారు. ఇప్పుడు కాంగ్రెసుఅభ్యర్థిగా ఎన్నికైన శ్రీమతి భగత్ ఆయన భార్య.

ఈన్‌స్టిన్ మెదడుపై పరిశీలకుల ప్రకటన

ప్రిన్స్‌టన్, ఏప్రిల్ 28

మృతిచెందిన పరిశ్యాత శాస్త్రవేత్త ఆల్‌బర్ట్ ఈన్‌స్టిన్ మెదడును పరిశీలించిన ప్రిన్స్‌టన్ ఆసుపత్రికారు ఏ అంశాలనుగురించి గాని ఒక పత్రికకన ఇప్పుడప్పుడే కానించకపోవడం శాస్త్రీయ పునఃపరిశీలన జరిగిన తర్వాత బహిరంగ విస్తారణ ఈన్‌స్టిన్ కుటుంబపు కోరికపై ఇలా విశ్వాసంగిలకపని తెలుస్తున్నది.

శ్రీకృష్ణ రైస్‌మిల్

హైదరాబాద్, ఏప్రిల్ 28

గురువారము 28వ తేదీ రాత్రి శ్రీకృష్ణ రైస్‌మిల్ ప్రారంభోత్సవము రాజేంద్రపూర్ హైదరాబాదుజిల్లాలో జరుపబడెను.

ఉద్యోగుల ప్రభుత్వభీమా

పథకం అమలుపరుచుగురించి ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణరావుగారు తెలుగు పనంగం ఒకటి ఆలిండియా రేడియో 30 వ తేదీ రాత్రి 8-45 లకు ప్రసారం చేస్తుంది.

జి. రఘునాథమల్

బ్యాంకు లిమిటెడ్.

హైద్రాబాదు రాష్ట్రములో కెల్ల పురాతన సంస్థ అన్నివిధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైన సర్విస్ నడుపాయము లిచ్చును.

ప్రయాణ నడుపాయములశాఖ, రైలు, ఓడ లేక విమానముల మీద ప్రయాణము చేయుటకు మీకు

అన్ని ఏర్పాటులు చేయుటకు సంసిద్ధులు.

ఆబిడ్ రోడ్, హైద్రాబాదు.

అన్ని విధముల

మంచులు మరియు ఇంజక్షబుల్స్

ఎల్లప్పుడు దొరుకును.

జిల్లాల ఆర్డర్లు వెంటనే జారీ చేయబడును. జిల్లాల నుండి దరియాప్తులు కోరబడుచున్నవి.

రాయల్ మెడికల్ హాల్

ఆఫ్‌జల్ గంజ్ హయిదరాబాదు.

A. A.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

తల్‌వార్ ఫిలిమ్స్ కానుక

రుఖ్‌సాన

(గేవాకలర్‌లో నృత్యములు)

తా: మీనకుమారి, కిషోర్‌కుమార్, షమ్మి, రణ్‌ధీర్ మొ॥

దర్శకత్వము:- ఆర్. సి. తల్‌వార్.

సంగీతము:- సజ్జాద్.

జమ్‌అంద్ హైద్రాబాదు. కమల్ హైద్రాబాదు.

మనోహర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥.

ప్రకాష్ పిక్చర్సు సికింద్రాబాదు రిలీజ్.

జంటనగరములలో అంజలి పాత్రను అభినందించుచున్నారు.

అంజలి వారి అనారకలి

తెలుగు

తారాగణం:- అంజలి- కన్నాంబ- బాలసరస్వతి- నాగయ్య- నాగేశ్వరరావు- యస్. వి. రంగారావు-

దర్శకత్వం:- వేదాంతం. రచన:- సముద్రాల. మ్యూజిక్:- ఆదినారాయణరావు.

సాగర్ హైద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు. (పూర్ణ రిలీజ్) మార్కండేయ వరంగల్

నేడు 3 ఆటలు:- 2-45, 6-15 మరియు 9-30 గం॥.

EDITED PRINTED AND PUBLISHED BY N. HAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.